# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 93 గురువారం 25 మే 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# దేశానికే తలమానికం ఆంధ్ర ప్రదేశ్

**తల్లుల ఖాతాల్లోకి రూ.703 కోట్ల జగనన్న విద్యా దీవెన నిధులు**

**పేదరికంతో చదువులు ఆగరాదన్నదే లక్ష్యం..**

**నాలుగేళ్లలో ఉన్నత విద్య కోసమే రూ. 14,912 కోట్ల ఖర్చు చేశాం.. సీఎం జగన్**

**కొవ్వూరు :**

పేదరికం కారణంగా నా పేదల చదువులు ఎంత మాత్రం ఆగరాదన్న లక్ష్యంతో మన ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం జగన్ పేర్కొన్నారు. ఉజ్వల భవిష్యత్తుకు చదువులే పునాది అని పేర్కొన్న సీఎం జగన్ ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఉన్నత చదువులు అందించడమే ధ్యేయంగా

02



# పార్లమెంట్ ప్రారంభానికి ... విపక్ష పార్టీలు దూరం



**న్యూఢిల్లీ :**

ఈ నెల 28వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించనున్నారు. అయితే...ఈ కార్యక్రమానికి అన్ని పార్టీలకూ ఆహ్వానాలు అందాయి. కానీ విపక్షాలు మాత్రం వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికే కొన్ని ప్రధాన పార్టీలు "వెళ్లేదే లేదు" అని తేల్చి చెప్పాయి. ౦౦ఖ,౨ఓఅతో పాటు వామపక్షాలు అధికారికంగా

02



## త్రిపుర బ్రాండ్ అంబాసిడర్‌గా గంగూలీ

**అగర్తలా :**

ఇండియన్ క్రికెట్ టీమ్ మాజీ కేప్టెన్ సౌరవ్ గంగూలీకి కీలక బాధ్యతలు అప్పగించింది కేంద్ర ప్రభుత్వం. త్రిపుర టూరిజం బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తున్నట్టు ప్రకటించింది. త్రిపుర ముఖ్యమంత్రి డాక్టర్ మాణిక్ సాహా ఈ విషయం అధికారికంగా వెల్లడించారు. గంగూలీకి కాల్ చేసి మాట్లాడిన ఆయన...రాష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంలో దాదా కీలక పాత్ర పోషిస్తారన్న నమ్మకముందని వెల్లడించారు. తమ నిర్ణయానికి గంగూలీ అంగీకారం తెలిపారని సంతోషం వ్యక్తం చేశారు. "ఇండియన్ క్రికెట్ టీమ్ మాజీ కేప్టెన్ సౌరవ్ గంగూలీ మా మాటకు, నిర్ణయానికి గౌరవమివ్వడం చాలా సంతోషంగా ఉంది. త్రిపుర పర్యాటకానికి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండాలన్న మా ప్రతిపాదనకు ఆయన అంగీకరించారు. ఇదే విషయమై ఆయనతో నేను ఫోన్‌లో మాట్లాడాను. రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధిలో

02

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపిల బలాబలాలు

## ఎన్డీటీవీ,లోక్‌నీతి,సెంటర్ ఫర్ ద స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీల సంయుక్త సర్వే

**న్యూ ఢిల్లీ :**

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత నుంచి ఆ పార్టీ విషయంలో ఒక సానుకూల వాతావరణం కనిపించటం తెలిసిందే. అప్పటివర కు కాంగ్రెస్ మీద వినిపించిన నెగిటివ్ స్టోరీల స్థానే.. ఒకలాంటి పాజిటివ్ స్టోరీలు తెర మీదకు వస్తున్నాయి. ఈ మార్పు పార్టీ కీలక నేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర నుంచి మొదలైనా.. కర్ణాటక ఫలితాల తర్వాత ఫోకస్ పెరిగిందన్న మాట వినిపిస్తోంది. ఈ వాదన కు బలం చేకూరేలా తాజాగా ఎన్డీటీవీ, లోక్నీతి, సెంటర్ ఫర్ ద స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ సంయుక్తంగా నిర్వహించిన సర్వే ఒకటి స్పష్టం చేస్తోంది .ప్రజాభిప్రాయం పేరుతో నిర్వహించిన ఈ సర్వే కాంగ్రెస్ బలాన్ని స్పష్టం చేసింది. అదే సమయంలో ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ నే చాలామంది ఇష్టపడుతున్న విషయాన్ని స్పష్టం

02





## ఈ నెల 29న జీఎస్ఎల్వీ -ఎఫ్12 ప్రయోగం

**శ్రీహరికోట**

దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దేశాలకు చాటి చెబుతున్న ఇస్రో..మరో ప్రయోగానికి

02

## భోగశ్రీనివాసుడికి సహస్రకలశాభిషేకం



02

## ఎమ్మెల్సీ కవితతో పాటు కేజ్రీవాల్‌పై సుఖేశ్ ఆరోపణలు

**మనీలాండరింగ్ కేసులో జైలులో ఉన్న సుఖేశ్ చంద్రశేఖర్ నేడు మరో లేఖను విడుదల**

**త్వరలోనే కేజ్రీ వాల్ మరో కుంభకోణాన్ని బయట పెడతా**

**వాస్తవాలు బయట పెడుతున్నందుకే మానసికంగా వేధిస్తున్నారు**

**న్యూఢిల్లీ :**

మనీలాండరింగ్ కేసులో అరెస్టయి ఢిల్లీ జైలులో ఉన్న సుఖేశ్ చంద్రశేఖర్ నేడు మరో లేఖను విడుదల చేశారు. ఈసారి ఎమ్మెల్సీ కవితతో పాటు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌పై సైతం ఆరోపణలు చేశారు. కేజ్రీవాల్ ఇంటి నిర్మాణంపై సుఖేశ్ చంద్రశేఖర్ మరోసారి ఆరోపణలు చేశారు. ఆ ఇంటి ఫర్నిచర్‌కి అయిన ఖర్చులను తానే భరించానన్నారు. అందుకు సంబంధించిన బిల్లులున్నాయని వెల్లడించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత షెల్ కంపెనీల అకౌంట్స్ నుంచి మారిషస్ లోని కైలాష్ గెహ్లాట్ బంధువుల అకౌంట్లకు నగదు బదిలీ అయ్యిందని తెలిపారు. 25+25+30



02

# దేశానికే తలమానికం ఆంధ్ర ప్రదేశ్

(మొదటిపేజీ తరువాయి)

జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్నట్లు వివరించారు. తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు వేదికగా 2023 విద్యా సంవత్సరంలో జనవరి మార్చి త్రైమాసికానికి సంబంధించి 9.95 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ బటన్ నొక్కి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 703 కోట్ల నిధులను సీఎం జగన్ జమ చేశారు. ఈ సందర్భంగా కొవ్వూరులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ గత నాలుగేళ్లలో కేవలం విద్యార్థుల ఉన్నత చదువుల కోసమే రూ. 14,912 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. గత టీడీపీ ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించకుండా పెండింగ్ లో ఉంచిన రూ. 1,778 కోట్లను కూడా మన ప్రభుత్వంలో చెల్లించామని సీఎం జగన్ వివరించారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో మొదలైన చదువుల విప్లవం దేశానికి దశ దిశ చూపిస్తుందన్నారు. పిల్లల చదువులపై చేస్తున్న ఖర్చు మానవ వనరులపై చేస్తున్న పెట్టుబడి అని దీంతో రాష్ట్ర సర్వతోముఖాభివ‘ద్ధి సాధ్యపడుతుందని సీఎం జగన్ పేర్కొన్నారు. పిల్లలు చదువుకుంటే భావితరాలు బాగుపడతాయని సమాజంలో వివక్ష పోవాలన్నా పేదరికం పోవాలన్నా చదవే గొప్ప అస్త్రంగా పనిచేస్తుందన్నారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనార్టీలు, నా నిరుపేదలు సామాజికంగా ఎదిగి ఆర్థికంగా బలపడాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు.నాడు-నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మారుస్తున్నామని దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య 30 లక్షల నుంచి 40 లక్షలకు పెరిగిందని సీఎం జగన్ వివరించారు. ఉన్నత విద్యలో నాణ్యత కోసం కరిక్యులమ్ ను జాబ్ ఓరియోంటెడ్‌గా ఉండేటట్లు తీర్చిదిద్దామన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో నాలుగేళ్ల హానర్స్ కోర్స్ ను ప్రవేశపెట్టిన అంశాన్ని గుర్తు చేశారు. పిల్లల్లో నైపుణ్యం పెంచేందుకు మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలతో నైపుణ్య శిక్షణ ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం నుంచి ఒక సత్య నాదెళ్ల రావాలి: సీఎం జగన్ప్రతి పేద విద్యార్థి ఆర్థిక పరమైన కారణాలతో ఉన్నత చదువులకు దూరం కాకూడదనే లక్ష్యంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబం నుంచి ఒక సత్య నాదెళ్ల రావాలని తాను కోరుకుంటున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. దీని కోసం విద్యార్థులు ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునేలా చదువుల్లో రాణించాలని సూచించారు. ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి తోడుగా ఉంటామని సీఎం జగన్ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చదువులపై చేస్తున్న ఖర్చుతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మునిగిపోతోందంటూ కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని కానీ తాను మాత్రం విద్యార్థుల చదువుల కోసం చేస్తున్న ఖర్చును హ్యూమన్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ గా భావిస్తున్నానని ఇదే నా రాష్ట్రానికి భవిష్యత్తులో అండగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.. రాబోయే రోజుల్లో దేశానికి ఆంధ్రప్రదేశ్ దశదిశ చూపించబోతుందన్నారు సీఎం జగన్. పిల్లల చదువులపై చేస్తున్న ఖర్చు హ్యూమన్ కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ అన్నారు. పిల్లలు చదువుకుంటే భావితరాలు బాగుపడతాయని అభిప్రాయపడ్డారు. వివక్ష పోవాలన్నా పేదరికం పోవాలన్నా చదవన్నదే గొప్ప అస్త్రమని తెలిపారు. పిల్లల్లో చదువును ప్రోత్సహించేందుకే విద్యా దీవెన తీసుకొచ్చామన్నారు. ఈ పథకంతో 9.95 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరిందని తెలిపారు. విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ. 703 కోట్లు జమ చేస్తున్నామన్నారు. విద్యా దీవెన ద్వారా నాలుగేళ్లలో రూ. 10, 636 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, నిరుపేదలు సామాజికంగా ఎదగాలనే నాలుగేళ్ల పాలనలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు సీఎం జగన్. తరాల తలరాతలు మారాలంటే విద్య ఒక్కటే మార్గమని తెలిపారు. జీవితంలో ఉన్నతస్థాయికి వెళ్లాలంటే విద్యతోనే సాధ్యమని పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో విద్యాదీవెన పథకానికి సంబంధించి నిధులను ఆంధ్రప్రదేశ్ సీఎం వైయస్ జగన్ విడుదల చేశారు. ఈ మేరకు 2023 మార్చి త్రైమాసికానికి సంబంధించిన 703 కోట్ల రూపాయల నిధులను బటన్ నొక్కి 9.95 లక్షల మంది విద్యార్థుల తల్లి ఖాతాల్లో నగదు జమ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడారు. భావి తరాల పిల్లల తలరాతలు మార్చేందుకే ఈ విద్యా దివెన ఖర్చు అని, ఇవే మానవ వనరులమీద పెట్టుబడులు అని చెప్పుకొచ్చారు. ఇంకా రానున్న రోజుల్లో దేశానికి దశ, దిశ ఆంధ్రప్రదేశ్ చూపిస్తుందని పేర్కొన్నారు. ఇంకా ఏ రాష్ట్రంలో లేని విధంగా నర్సరీ నుంచి, ఉన్నత విద్యవరకూ విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయని అన్నారు.సీఎం జగన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. ‘మన సమాజంలో పేదరికంలో మగ్గిపోతున్న కుటుంబాలు చాలా ఉన్నాయి. ఆ కుటుంబాల తలరాతలు మారాలి. వారు పేదరికం నుంచి బయటకు రావాలి. ఆ కుటుంబాల నుంచి డాక్టర్లు, ఇంజినీర్లు, కలెక్టర్లు లాంటి వారు తప్పక రావాలి. పేదరికం అనే సంకెళ్లను వారు తెంచుకోవాలి. అయితే దానికి చదువు ఒక్కటే మార్గం. అందుకే నాలుగేళ్ల మా ప్రభుత్వ పాలనలో మీ బిడ్డగా, మీ అన్నగా, మీ తమ్ముడిగా, మీ వాడిగా అడుగులేశాం. నా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, నా మైనార్టీలు, నా నిరుపేద వర్గాలు సామాజికంగాను, ఆర్థికంగానూ గట్టిగా నిలబడాలంటే, వారు వివక్ష సంకెళ్లను తెంచుకోవాలంటే.. దానికి చదువులు ఒక్కటే మార్గం. ఒక అంబేద్కర్, ఒక సావిత్రీ పూలే కాని, మౌలానా అబ్దుల్ ఆజాద్ కాని వారి నోట్లోనుంచి వచ్చిన మాట ఏంటంటే.. చదువు అనేది ఒక్క అస్త్రం అని. అలాంటి చదువుల విప్లవం మన రాష్ట్రంలో నాలుగు సంవత్సరాలుగా చేపట్టాం. చదువులు అన్నవి పేదలకు ఒక హక్కుగా అందాలి’ అని పేర్కొన్నారు.అలాగే మా ప్రభుత్వం ఉన్నత విద్యలు కొనసాగించాలనుకునేవారికి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాలను అమలు చేస్తోందని, పూర్తి ఫీజులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి ప్రతి త్రైమాసికంలోనూ జమచేస్తున్నామని పేర్కొన్నారు సీఎం జగన్. అయితే చంద్రబాబు ప్రభుత్వంలో అరకొరగా ఫీజులు చెల్లించారని టీడీపీపై ఎద్దేవా చేశారు. చంద్రబాబు రూ. 1777 కోట్ల రూపాయలు బకాయిపెట్టాడని, ఆడబ్బును కూడా మన ప్రభుత్వమే తీర్చిందని, బోర్డింగ్ ఫీజులను కూడా ప్రభుత్వమే చెల్లిస్తోందని, ప్రతి ఏటా వసతి దీవెన కింద రెండు మార్లు తల్లుల ఖాతాల్లోకి జమచేస్తున్నామన్నారు. అలాగే అక్షరాల 25 లక్షల మందికిపైగా విద్యార్థులకు ఈ పథకం వర్తింపు చేస్తున్నామని, కేవలం ఒక్క ఈ పథకానికే రూ.4,275.76 ఖర్చుచేశామని తెలిపారు.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపిల బలాబలాలు

(మొదటిపేజీ తరువాయి)

చేయటం గమనార్హం. మొత్తం 19 రాష్ట్రాల్లోని 71 నియోజకవర్గాల్లోని 7202 మందితో నిర్వహించిన సర్వే ప్రకారం.. 43 శాతం మంది బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే వైపే మొగ్గు చూపారు. ముచ్చటగా మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందన్న విషయాన్ని వారి నోటి వెంట వచ్చినట్లు సర్వే వెల్లడించింది.

ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే తమ ఓటు బీజేపీకే అని అత్యధికులు చెప్పగా.. 38 శాతం మంది మాత్రం బీజేపీకి తాము ఓటు వేయమన్న విషయాన్ని పేర్కొన్నారు. ఓట్ల శాతంలో చూస్తే బీజేపీ 43 శాతంతో ముందు ఉంది. ఇక్కడ గమనించాల్సిన మరో అంశం ఏమంటే.. ఇదే తరహాలో 2019లో నిర్వహించిన సర్వేలో బీజేపీకి 44 శాతం రాగా.. ఇప్పుడు ఒక శాతం తగ్గింది.

అదే సమయంలో 2019లో కాంగ్రెస్ పార్టీకి కేవలం 19 శాతం మాత్రమే ఓటర్లు మొగ్గుచూపగా.. తాజా సర్వేలో మాత్రం మరో పది శాతం అదనంగా 29 శాతం పెరుగుదలను నమోదు చేయటం గమనార్హం. మోడీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు చేస్తున్న అభివృద్ధి తమకు సంతృప్తినిస్తున్నట్లు 55 శాతం మంది చెబితే..అందులో ఫర్లేదన్న మాట 38 శాతం మంది నోటి నుంచి వచ్చింది. కేవలం 21 శాతం మంది మాత్రమే తమ అసంతృప్తిని వ్యక్తం చేయటం గమనార్హం. ఇక.. సర్వేలో పాల్గొన్న వారిలో 43 శాతం మంది మోడీని ప్రధానిగా తమ ఓటు వేస్తే.. రాహుల్ కు 27 శాతం మంది మొగ్గు చూపారు. 2019తో పోలిస్తే మోడీ ఒక శాతం ఓట్ల ను కోల్పోతే.. రాహుల్ గాంధీకి మాత్రం మూడు శాతం ఓట్లు అదనంగా పెరిగాయి. అయినప్పటికీ ఇరువురికి మధ్య ఓట్ల వ్యత్యాశం16 శాతం ఉంది. మూడో స్థానంలో మమతా బెనర్జీకి 4 శాతం ఉంటే.. అదే 4 శాతంతో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నిలిచారు. ఇక.. మూడు శాతం మంది మాత్రం అఖిలేశ్ యాదవ్ పేరు చెప్పటం గమనార్హం. ప్రధాని రేసులో ఉన్నట్లుగా మీడియాలో వచ్చే బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కు ఒక శాతం మంది మాత్రమే ఓటేశారు.ఇంతకీ మోడీలో మీకు నచ్చిందేమన్న ప్రశ్నకు ఆయన ప్రసంగాలు నచ్చుతాయని 25 శాతం మంది చెబితే.. 20 శాతం మంది మోడీ చేసిన డెవలప్ మెంట్ తో తాను అభిమానులం అయినట్లు చెప్పగా.. 13 శాతం మంది మాత్రం ఆయన కష్టపడే తత్వానికి ఫిదా అవుతున్నట్లు పేర్కొన్నారు. 11 శాతం మంది మాత్రం ఆయన విధానాల కు తాము అభిమానులమని చెప్పటం కనిపించింది. మొత్తంగా మోడీకి తిరుగులేదన్న విషయం తాజా సర్వే స్పష్టం చేసింది. కాకుంటే.. గతంలో పోలిస్తే.. ప్రస్తుతం కాంగ్రెస్ పరిస్థితి కాస్తంత మెరుగు పడినట్లుగా చెప్పక తప్పదు.

# త్రిపుర బ్రాండ్ అంబాసిడర్‌గా గంగూలీ

(మొదటిపేజీ తరువాయి)

ఆయన కీలక పాత్ర పోషిస్తారన్న నమ్మకముంది”త్రిపుర పర్యాటక మంత్రి సుశాంత చౌదరి గంగూలీ ఇంటికి వెళ్లి కలిశారు. ఆయనతో పాటు మరి కొందరు దాదాను కలిసి అభినందనలు తెలిపారు. సుశాంత చౌదరితో కాసేపు మాట్లాడిన గంగూలీ...ప్రభుత్వ ప్రతిపాదనకు అంగీకరిస్తున్నట్టు చెప్పారు. ఎప్పుడు పిలిచినా ఆ రాష్ట్రానికి రావడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు దాదా. గంగూలీ త్వరలోనే విదేశాల్లో పర్యటించనున్నారు. ఆ టూర్ పూర్తైన తరవాత త్రిపురకు వెళ్లే అవకాశాలున్నాయి. ప్రస్తుతం అందిన సమాచారం ప్రకారం...జూన్ నెలాఖరుకి త్రిపురకు వెళ్తారు. త్రిపురలోని బీజేపీ ప్రభుత్వం మొదటి నుంచి పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇకో టూరిజం, టీ టూరిజం లాంటి కొత్త విధానాలతో అందరినీ ఆకర్షించింది. అయితే..ఈ నిర్ణయాన్ని ప్రకటించిన వెంటనే వెస్ట్‌బెంగాల్‌లోని హుగ్లీలో బీజేపీ కార్యాలయం వద్ద సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంచి సందడి చేశారు. ఈ హడావుడి కారణంగా...మరోసారి దాదా పొలిటికల్ ఎంట్రీపై చర్చ జరుగుతోంది. చాలా రోజులుగా బీజేపీతో సన్నిహితంగా ఉంటున్నారు గంగూలీ. 2021లో జరిగిన వెస్ట్ బెంగాల్ ఎన్నికల్లోనే సౌరవ్ గంగూలీ బీజేపీలో చేరతారన్న ఊహాగానాలు వచ్చాయి. కానీ...రాజకీయాలకు దూరంగా ఉంటానంటూ ప్రకటించారు దాదా. 2019లో సౌరవ్ గంగూలీని ఃఅఅఎ ప్రెసిడెంట్‌గా నియమించారు. అప్పుడే దాదా పొలిటికల్ ఎంట్రీపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఆయన బీజేపీ తరపున ప్రచారం చేయడమే కాకుండా..పోటీ కూడా చేస్తారని కూడా అన్నారు. కానీ...ఆ తరవాత దాదా క్లారిటీ ఇచ్చారు. ఆ తరవాత 2021లో గంగూలీకి మైల్డ్ హార్ట్ అటాక్ వచ్చింది. అప్పుడు కేంద్రహోం మంత్రి అమిత్‌షా స్వయంగా వెళ్లి పరామర్శించారు. డిన్నర్ కూడా చేశారు. 2021లో బెంగాల్‌లో ఎన్నికలు జరిగాయి. కానీ...దాదా మాత్రం రాజకీయాలకు దూరంగానే ఉన్నారు. అందరూ అనుకున్నట్టుగా బీజేపీలో చేరలేదు. అయితే..ఎప్పుడైతే బీసీసీఐ ప్రెసిడెంట్‌గా ఆయన పదవీ కాలం ముగిసిందో..అప్పుడు మరో చర్చ మొదలైంది. ఆయన బీజేపీలో చేరలేదు కాబట్టే ఆయనను పదవిలో కొనసాగించలేదని ఎఓఅ పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. అయితే..ఇప్పుడు త్రిపుర పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తూ బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల మరోసారి దాదా రాజకీయాల్లోకి వస్తారా..? అన్న ఆసక్తికర చర్చ జరుగుతోంది

# పార్లమెంట్ ప్రారంభానికి ...విపక్ష పార్టీలు దూరం

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించాయి కూడా. ఆ తరవాత థాక్రే శివసేన తరపునా ప్రకటన వచ్చింది. సీనియర్ నేత సంజయ్ రౌత్...”అందరితో పాటూ మేము” అని స్పష్టం చేశారు. అన్ని పార్టీలూ బైకాట్ చేయనున్నాయి. ఇదంతా ఎందుకు అంటే...కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాల్సింది గవర్నర్ కానీ...ప్రధాని కాదు అని వాదిస్తున్నాయి ప్రతిపక్షాలు. ఈ విషయమై ఇప్పటికే బీజేపీ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. ఖీఏఆ ఈ వివాదంపై కీలక ట్వీట్ చేసింది. “రాష్ట్రీయ జనతా దళ్ కొత్త పార్లమెంట్ ప్రారంభ కార్యక్రమానికి హాజరు కాకూడదని నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ తీరుకి వ్యతిరేకంగా బైకాట్ చేస్తున్నాం” అని వెల్లడించింది. అటు సంజయ్ రౌత్ “అన్ని ప్రతిపక్ష పార్టీలూ బైకాట్ చేయాలని నిర్ణయించుకున్నాయి. మేం కూడా అదే బాటలో నడుస్తాం” అని స్పష్టం చేశారు. అటు జేడీయూ కూడా ఈ కార్యక్రమానికి హాజరు కాకూడదని నిర్ణయం తీసుకుంది. జేడీయూ ప్రతినిధి ఒకరు ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్రంగా మండి పడ్డారు. పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాల్సిన హక్కు ప్రధానికి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. “అసలు కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించాల్సిన అవసరమేముంది..? మన ముందు తరాల వారిని గౌరవించాలన్న కనీస మర్యాద కూడా లేదా..? అనవసరంగా డబ్బులు వృథా చేశారు. దేశంలో ఈ స్థాయిలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత ఉన్న సమయంలో ఇలాంటి నిర్మాణాలు ఎందుకు....” ఇక సమాజ్‌వాదీ పార్టీ (ాఖ) చీఫ్ అఖిలేష్ యాదవ్ కూడా ఈ కార్యక్రమానికి వెళ్లొద్దని డిసైడ్ అయ్యారు. దక్షిణాది విషయానికొస్తే...తమిళనాడులోని పార్టీ తాము రావడం లేదని అధికారికంగా ప్రకటించింది. ఎన్‌సీపీ ప్రతినిధి ఇదే విషయం వెల్లడించారు. ఇక ఃఖీ పార్టీ కూడా హాజరయ్యే అవకాశాలు కనిపించడం లేదు. కొందరు ఎంపీలు ఇదే విషయాన్ని చెప్పారు. “అంతా నేనే” అని ప్రధాని ప్రచారం చేసుకునే ఆ కార్యక్రమానికి తాము వెళ్లాల్సిన అవసరం లేదని ఎఓఅ స్పష్టం చేసింది. సీపీఐ జాతీయ సెక్రటరీ డీ రాజా ఇదే ప్రకటించారు. మే 28వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించనున్నారు ప్రధాని మోదీ.

### ఇది రాజకీయాలకు సమయం కాదు

ఈ నెల 28వ తేదీన జరగనున్న కొత్త పార్లమెంట్ ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యే ప్రసక్తే లేదని విపక్షాలు తేల్చి చెప్పాయి. ఇప్పటికే 19 పార్టీలు లేఖ రాశాయి. ఈ నిర్ణయంపై కేంద్రహోం మంత్రి అమిత్ షా స్పందించారు. దీన్ని రాజకీయం చేయొద్దని అన్నారు. ఈ పార్లమెంట్ భవనం ప్రధాని మోదీ దూరదృష్టికి నిదర్శనం అని వెల్లడించారు.”ఈ కొత్త పార్లమెంట్ భవనం ప్రధాని మోదీ ముందుచూపుకి నిదర్శనం. మే 28వ తేదీన ప్రధాని ఈ భవనాన్ని దేశానికి అంకితం చేయనున్నారు. దాదాపు 60 వేల మంది కార్మికుల శ్రమతో కట్టిన భవనమిది. ఇది చిరస్థాయిలో నిలిచిపోతుంది. ఈ కార్యక్రమంలోనే ఆ కార్మికులందరినీ ప్రధాని మోదీ సత్కరిస్తారు”

**- అమిత్ షా, కేంద్ర హోం మంత్రి**

ఇదే అంశంపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా స్పందించారు. ఇదో చరిత్రాత్మకమైన సందర్భమని, రాజకీయాలు చేయాల్సిన సమయం కాదని వెల్లడించారు. తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని పునరాలోచించాలని సూచించారు. “ఇది ఓ చరిత్రాత్మకమైన సందర్భం. ఇలాంటి కార్యక్రమానికి అందరూ మద్దతుగా నిలవాలి. ఇది రాజకీయాలు చేయాల్సిన సమయం కాదు. బైకాట్ చేసి అనవసరమైన అంశాలపై చర్చ జరిగేలా చేయడం సరికాదు. ఇది చాలా దురదృష్టకరం. పార్టీలన్నీ పునరాలోచించుకోవాలి. నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నాను”

**ప్రహ్లాద్ జోషి, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి**

అటు అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ కూడా ప్రతిపక్షాల నిర్ణయంపై అసహనం వ్యక్తం చేశారు. గడువులోగా నిర్మాణం పూర్తవుతుందని వాళ్లు అనుకోలేదని, ఇప్పుడది సాధ్యమయ్యే సరికి ఏం చేయాలో అర్థంకాక ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటు న్నారని విమర్శించారు.”ఇలా బైకాట్ చేస్తారని తెలిసిందే. కొత్త పార్లమెంట్‌ని కట్టడం వాళ్లకు ఇష్టం లేదు. ఇంత తొందరగా నిర్మాణం పూర్తవుతుందని వాళ్లు ఊహించలేదు. కానీ...గడువులోగా ఇది పూర్తైంది. ఇది చూసి వాళ్లు తట్టుకోలేకపోతున్నారు. మొహం చూయించుకోలేకే..ఇలా బైకాట్ అని నాటకాలు చేస్తున్నారు. వీరసావర్క్‌కి సంబంధించిన ఓ కీలక తేదీ రోజునే పార్లమెంట్ భవనాన్ని ప్రారంభిస్తున్నాం. బహుశా ఇది కూడా వాళ్లను ఇబ్బంది పెడుతుందేమో’

**– హిమంత బిశ్వ శర్మ, అసోం ముఖ్యమంత్రి**

# భోగశ్రీనివాసుడికి సహస్రకలశాభిషేకం

**తిరుమల :**

తిరుమల శ్రీవారి ఆలయంలోని శ్రీ భోగ శ్రీనివాసమూర్తికి మే 28వ తేదీన ప్రత్యేకంగా సహస్రకలశాభిషేకం జరుగనుంది. 17 ఏళ్లుగా శ్రీవారి ఆలయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి 8.30 గంటల నడుమ శ్రీవారి ఆలయంలోని బంగారువాకిలి చెంత భోగ శ్రీనివాసమూర్తికి అర్చకస్వాములు ఏకాంతంగా సహస్రకలశాభిషేకం నిర్వహిస్తారు. ఈ ఉత్సవంనాడు శ్రీవారి ఆలయంలోని ఆర్జిత సేవలన్నీ యథావిధిగా కొనసాగుతాయి.పల్లవ రాణి సామవాయి పెరుందేవి క్రీ.శ 614వ సంవత్సరంలో జ్యేష్ఠ మాసంలో 18 అంగుళాల పొడవుగల వెండి భోగ శ్రీనివాసమూర్తి విగ్రహాన్ని తిరుమల శ్రీవారి ఆలయానికి కానుకగా సమర్పించారు. ఇందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఆలయంలో శ్రీ భోగ శ్రీనివాసమూర్తికి సహస్రకలశాభిషేకం నిర్వహిస్తారు. పల్లవరాణి కానుకకు సంబంధించిన ఈ శాసనం ఆలయ మొదటి ప్రాకారంలోని విమాన వేంకటేశ్వరుని విగ్రహం కింది భాగంలో గోడపైన కనిపిస్తుంది. ఆగమం ప్రకారం శ్రీవారి ఆలయంలోని పంచబేరాల్లో ఒకరైన శ్రీ భోగ శ్రీనివాసమూర్తిని కౌతుకమూర్తి అని, శ్రీ మనవాళపెరుమాళ్ అని కూడా పిలుస్తారు.మరోవైపు తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. సోమవారం శ్రీవారిని 78,349మంది భక్తులు దర్శించుకున్నారు. 39,634 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.. హుండీకి రూ. 4.56 కోట్ల ఆదాయం వచ్చినట్లు టీటీడీ తెలిపింది. 15 కంపార్ట్‌మెంట్లలో భక్తులు స్వామివారి దర్శనానికి వేచి ఉన్నారు. ాూఆ టోకెన్లు లేని సర్వ దర్శనానికి 18 గంటల సమయం పడుతోంది. మే 31 నుంచి జూన్ 8వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలకు ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాలలో భాగంగా సోమవారం విశేష హోమాలు నిర్వహించారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు యాగశాలలో హోమగుండాలను వెలిగించి పుణ్యాహవచనం, విష్వక్సేనారాధన, కుంభారాధన, పంచగవ్యారాధన నిర్వహించారు. తరువాత ఉక్త హోమాలు, పంచసూక్త హోమాలు జరిగాయి. సాయంత్రం 6 నుంచి రాత్రి 8.30 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# ఈ నెల 29న జీఎస్ఎల్వీ -ఎఫ్12 ప్రయోగం

(మొదటిపేజీ తరువాయి)

సన్నద్ధమవు తోంది. నావిగేషన్ వ్యవస్థను పటిష్ట పరిచే విధంగా రూపొందించిన 2232 కిలోల బరువుగల ఎన్వీఎస్-01 ఉపగ్రహాన్ని ఈ ప్రయోగం ద్వారా నింగిలోకి ప్రవేశపెట్ట నుంది. స్వదేశీ పరిజ్ఞానంతో నావిగేషన్ వ్యవస్థకు రూపొందించేందుకు శ్రీకారం చుట్టిన ఇస్రో ఇప్పటి వరకు 7 ఉపగ్రహాలను ప్రయోగించి నావిగేషన్ వ్యవస్థను పటిష్టపరిచింది. ఈ ఉపగ్రహం 12 సంవత్సరాల పాటు సేవలు అందించేలా రూపొందించారు. ఈ నెల 29వ తేదీన 10.42 గంటలకు ఈ రాకెట్ ప్రయోగాన్ని చేపట్టేందుకు ఇస్రో సన్నద్ధ మవుతుంది. ఇప్పటికే జీఎస్ఎల్వీ -ఎఫ్12 రాకెట్ అనుసంధాన ప్రక్రియను అసెంబుల్ సెంటర్లో శాస్త్రవేత్తలు పూర్తి చేశారు. రాకెట్ అగ్రభాగాన ఎన్వీఎస్ -01 ఉపగ్రహాన్ని అమర్చి ఉష్ణకవచం అమర్చారు. రాకెట్కు ల్యాంచ్ ప్యాడ్ వద్దకు చేర్చి తుది పరీక్షలు నిర్వహించనున్నారు

# కవిత, కేజ్రీవాల్‌పై సుఖేశ్ ఆరోపణలు

(మొదటిపేజీ తరువాయి)

కోట్ల నగదు బదిలీలు జరిగాయన్నారు.ఇందుకు సంబంధించి కేజ్రీవాల్ ఫేస్ టైం చాట్స్ వివరాలను కూడా త్వరలోనే విడుదల చేస్తానని సుఖేశ్ చంద్రశేఖర్ తెలిపారు. వాస్తవాలు బయటపెడుతున్నందుకే తనను మానసికంగా వేధిస్తున్నారని పేర్కొన్నారు. తనకు అనుకూలమైన జైలు అధికారుల ద్వారా వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. ఈ విషయంపై జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశానన్నారు. త్వరలోనే కేజ్రీ వాల్‌కు సంబంధించి మరో కుంభకోణాన్ని బయట పెడతానని సుఖేశ్ చంద్రశేఖర్ వెల్లడించారు.

# ఆందోళనపై వెనక్కి తగ్గేది లేదంటున్న ఉద్యోగులు

**విజయవాడ :**

ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు తాము ఉద్యమాన్ని ఆపబోమని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు తేల్చి చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై గత 70 రోజులుగా ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో పోరాడుతున్నామని అన్నారు. ఉద్యోగులకు బకాయి పడ్డ రూ.కోట్ల జీతాలను ప్రభుత్వం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 27, 28వ తేదీల్లో ఏలూరు, గుంటూరులో ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తామని బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు.ఏపీ పీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ ఈ నెల 24న మహాసభలు నిర్వహించనుంది. ఈ 27వ మహాసభల పోస్టర్లను బొప్పరాజు వెంకటేశ్వర్లు రెండు రోజుల క్రితమే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో నాలుగోదశ ఉద్యమానికి సిద్ధం అవుతున్నామని వెల్లడించారు. ప్రస్తుతం మూడో దశ ఉద్యమం నడుస్తోందని చెప్పారు. ఈ నెల 27న ఏలూరులో ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు ఉద్యోగులు తరలి రావాలని బొప్పరాజు పిలుపునిచ్చారు. తాము ఉద్యమం కొనసాగిస్తుండడం వల్లే ప్రభుత్వం స్పందిస్తోందని, తమ డిమాండ్లు న్యాయమైనవి కాబట్టే ప్రభుత్వం ముందుకు వస్తోందని స్పష్టం చేశారు. పీఆర్సీ, డీఏ బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, మిగతా డిమాండ్లపైనా చర్చ జరగాలని, సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమం కొనసాగిస్తామని బొప్పరాజు వివరించారు. డీఏ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారన్నది ప్రభుత్వం లిఖితపూర్వకంగా వెల్లడించాల్సిందేనని అన్నారు.ఉద్యోగులు, పెన్షనర్లు సహా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) సోమవారం నుంచి ఉద్యమాన్ని ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా తాలూకా కేంద్రాల్లో ఏపీజీఈఏ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేశారు. తొలి విడతగా 26 జిల్లాల్లోని 40 తాలూకా కేంద్రాల్లో వారు దీక్షలు చేపట్టారు. సీపీఎస్ రద్దు చేయాలని, ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, పెండింగ్ డీఏలు, వాటి బకాయిలు విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఏపీజీఈఏ సమర్పించిన 160 డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సూర్యనారాయణ, అస్కారరావు చెప్పారు. జూన్ 7 తేదీ వరకు అన్ని తాలూకాల్లో రోజువారీ నిరసన దీక్షలు, రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. జూన్ 8 నుంచి మలి దశ ఆందోళనలు చేపడతామని తెలిపారురాష్ట్రంలో మళ్ళీ ఎన్నికల సమయం ఆసన్నమైంది కానీ, గత ఎన్నికలకు ముందు పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఇప్పుడు నెరవేర్చే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకుండా వారు దాచుకున్న సొమ్మే ప్రభుత్వం వాడేసుకోడం ఏంటని ప్రశ్నించారు. పీఆర్సీ సహా చాలా సమస్యలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. వాటి పరిష్కారం కోసం దశల వారీ ఉద్యమానికి ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పిలుపు ఇచ్చిందని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు సహా వేర్వేరు శాఖల ఉద్యోగులు తమ ఉద్యమ కార్యాచరణలో పాల్గొంటారని చెప్పారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదని, సమ్మె తప్ప తమకు మరో మార్గం లేదని తెలిపారు.

# తోట వర్సెస్ రావెల

**గుంటూరు :**

ఏపీ బీఆర్ఎస్‌లో అప్పుడే చిచ్చు రేగిందా? పార్టీ రెండు వర్గాలుగా విడిపోయిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ ఏపీపై మొదట్లో గట్టి ఫోకస్ పెట్టినట్టు కనిపించినా ఆ తర్వాత పార్టీ వ్యవహారాలను పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు మహారాష్ట్ర పార్టీ శాఖపై తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. అయితే ఏపీలో మాజీ ఐఏఎస్ అధికారి తోట చంద్రశేఖర్‌కు పార్టీ బాధ్యతలు అప్పజెప్పారు. మరోనేత రావెల కిశోర్ బాబును కూడా పార్టీలో చేర్చుకున్నారు.అయితే కొంతకాలంగా ఈ ఇద్దరు నేతలకు పడటం లేదని సమాచారం. ఆదివారం గుంటూరులో ఏపీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అయితే ఈ ప్రోగ్రామ్‌కు అదే జిల్లాకు చెందిన రావెల కిశోర్ బాబుకు ఆహ్వానం అందలేదు. దీంతో ఏపీ బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు నేతలు ఎవరికి వారే యమునాతీరే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటుపరం కాకుండా అడ్డుకుంటామన్న చెప్పిన బీఆర్ఎస్ సింగరేణి తరఫున బిడ్ దాఖలు చేస్తామని ప్రకటించింది. అప్పట్లో తెలంగాణ మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ తెలంగాణకు చెందిన నేతలు సైతం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అంశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. కానీ ఆ తర్వాత పెద్దగా పట్టించుకోలేదు. ప్రస్తుతం ఏపీ బీఆర్ఎస్‌లో ఇద్దరు నేతలు రెండు వర్గాలుగా ఏర్పడ్డారు. మరి ఈ విబేధాలను బీఆర్ఎస్ ఎలా పరిష్కరిస్తుందో వేచి చూడాలి.

# ఎత్తిపోతలు... ఉత్తిపోతలు

**కర్నూలు :**

భీడు భూములను తడిపి రైతులకు సిరులు కురిపించేందుకు ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలు పాలకులు, అధికారుల పుణ్యమానీ ఉత్తిపోతలుగా మిగిలాయి. మోటార్ల మరమ్మతులు, ఎత్తిపోతల పథక నిర్వహణ కోసం రైతుల నుంచి వసూలు చేసిన డబ్బులు పెద్దలు కాజేయడంతో పథకం అబాసు పాలైంది. పెద్ద రైతులేమో గానీ చిన్న సన్నకారు రైతులు పెద్దల తీరుతో తీవ్ర ఇబ్బందులేదు ర్కొంటున్నారు. వీటిపై దృష్టి సారించాల్సిన అధికారులు, పాలకులు ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. ఫలితంగా రైతులు ఆశించిన స్థాయిలో పంటలు సాగు చేసుకోవడంలేదు. పథకం ప్రారంభించిన ఏడాది తప్ప నేటి వరకు పరిస్థితులు మరింత దయనీయంగా మారాయి. ఈ ఏడాదైనా నీటి సరఫరా చేసి పంటల సాగుకు సహకరించేలా చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం ముసలిమడుగు గ్రామ శివారు ప్రాంతంలో 8,500 ఎకరాలకు సాగు నీరు అందించేందుకు సంగమేశ్వరం, శివపురం ఎత్తిపోతల ప్రాజెక్టులను ఒకే చోట నిర్మించారు. శివపురం ఎత్తిపోతల కథకం కింద శివపురం, కొత్తపల్లె, గుమ్మడాపురం గ్రామాలకు చెందిన 2,405 మందికి చెందిన 3,500 ఎకరాలకు సాగు అందించేందుకు గానూ రూ.2526 లక్షలతో పథకాన్ని నిర్మించారు. అలాగే 3, 255 మంది రైతులకు చెందిన 5 వేల ఎకరాకు సాగు నీరు అందించేందుకు గానూ రూ.3,649 లక్షలతో 2014 ఫిబ్రవరి 26వ తేదిన ఈ పథకాలకు శంకుస్థాపన చేశారు. ప్రారంభించిన ఏడాదిలో రైతులకు పుష్కలంగా సాగు నీరు సరఫరా అయింది. ఆ తర్వాతి సంవత్సరం నుంచి సరైన రీతిలో నీరు సరఫరా కాకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు.నీటి కోసం కొన్ని సందర్భాల్లో రైతుల మధ్య గొడవలు చోటు చేసుకున్న సందర్భాలు లేకపోలేదు. రైతులకు సకాలంలో నీటిని సరఫరా చేసేందుకు, వాచ్ మెన్, మోటార్ల మరమ్మతుల కోసం ఎర్రమఠం, గుమ్మడాపురం, కొత్తపల్లె, శివపురం, సింగరాజుపల్లె, ముసలిమడుగు వంటి గ్రామాలకు చెందిన రైతుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. కానీ ఆ డబ్బులు పథకం నిర్వహణ కోసం ఖర్చు చేయకుండా పెద్దలు నిర్లక్ష్యం వహించారు. కొందరు పెత్తందార్లు డబ్బుల చెల్లించలేదు. దీంతో పెద్దరికంగా బాధ్యత తీసుకున్న కొందరు ఎర్రమఠం గ్రామానికి చెందిన రైతులు రైతుల డబ్బులను తమ సొంత ఖర్చుల కోసం వాడుకున్నారు. ప్రశ్నించిన వారికి ఎలాంటి సమాధానం చెప్పకపోవడమే కాకుండా రాజకీయం చేయడంతో నిలదీసేందుకు రైతులు ముందుకు రాలేదు.2016 నుంచి ఈ ఎత్తిపోతల పథకాలు నిర్వహణ లేమి కారణంగా ఆశించిన స్థాయిలో రైతులకు సాగు నీరు అందలేదు. అందుకు కారణాలు లేకపోలేదు. మోటార్లు కాలిపోవడంతో వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. దీంతో ఎర్రమఠం గ్రామ పెద్దలు రైతులకు సాగు నీరు అందాలంటే ఎకరాకు రూ.500ల నుంచి వెయ్యి రూపాయల వరకు వసూలు చేశారు. ఇలా దాదాపు రూ.20 లక్షల వరకు వసూలు చేశారు. అందులో పెత్తందార్లు చాలా మంది ఎలాంటి డబ్బులు చెల్లించలేదు. పైగా వారిదే పెత్తనం కావడంతో ఆ రైతుల నిధిని గ్రామ పెద్దల వద్దే ఉంచుకు న్నారు. కానీ ఆ డబ్బులను ఏ పనికి వినియోగించిన దాఖలాల్లేవని రైతులు వాపోయారు. రైతుల నుంచి వసూలు చేసిన డబ్బలు ఏమైందో అడిగేందుకు కూడా రైతులు జంకుతున్నారు.ఈ సారి రైతులను పోగు చేసి రానున్న వర్షాకాలంలో డీసీల నుంచి నీటిని సరఫరా చేసేందుకు గానూ ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని సరఫరా చేసేందుకు సహకరించాలని కోరడం దురదృష్టకరం. గతంలో చెల్లించిన డబ్బుల లెక్కల వివరాలు చెప్పకుండా మళ్లీ డబ్బులు ఎందుకు చెల్లించాలంటూ కొందరు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఎత్తిపోతల పథకాల నిర్వహణను ఎవరూ పట్టించుకోక పోవడంతో వాటికోసం ఏర్పాటు చేసిన ఇనుప కంచెను గుర్తు తెలియని దుండగులు దొంగిలించారు. శివపురం ఎత్తిపోతల పథకం మాత్రం రైతుల సహకారంతో సజావుగా సాగుతోంది. వారి మాదిరిగానే సంగమేవ్వరం ఎత్తిపోతల పథకం నిర్వహణ బాధ్యతను నిబద్ధతతో కల్గిన రైతులకు అప్పగించాలని రైతులు కోరుతున్నారు.

# రెండు వేలు మార్చుకొనేందుకు తంటాలు

**హైదరాబాద్ :**

రెండు వేల రూపాయల నోట్లను ఉపసంహరిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో వాటిని మార్చుకునేందుకు జనం తంటాలు పడుతున్నారు. సామాన్యుల వద్ద ఆ నోట్లు పెద్దగా లేనప్పటికీ.. ఉన్న వాటిని ఎవరూ తీసుకోకపోవడంతో వాటిని మార్చుకునేందుకు ఒకింత ఆందోళనకు గురవుతున్నారు. హాస్పిటల్స్, మెడికల్ షాపులు, పెట్రోల్ బంక్‌లు, కిరాణా షాపులు, వైన్స్?ల వద్ద, ఇతర వ్యాపారస్తులు ఎవరూ తీసుకోవడం లేదు. కొన్ని చోట్ల తీసుకోమని ఏకంగా బోర్డులు పెట్టేస్తున్నారు. అయితే, ఎక్కడైతే ఆ నోట్లను తీసుకుంటున్నారో జనం అక్కడికి పరుగులు తీస్తున్నారు.రెండు వేల రూపాయల నోట్లు లాస్ట్ ఇయర్ నుంచే పెద్దగా చలామణిలో లేవు. ఏటీఎంలలో డ్రా చేసినా రావడం లేదు. బ్యాంకుల్లో నగదు తెచ్చినా ఒకటి, రెండు మినహా మిగతావన్నీ రూ.500 నోట్లే ఇచ్చేవారు. ఇలా సామాన్య జనం వద్ద నుంచి 2 వేల నోట్లు వెళ్లడమే తప్ప తిరిగి వారి వద్దకు రాలేదు. చాలా కొద్ది మంది దగ్గర.. అదీ కొద్ది సంఖ్యలో మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. కాలనీల్లోని షాపులు, మార్కెట్ల వద్ద అయితే ఆ నోటు అసలు కానొస్తలేదు. ఎవరిని పలకరించినా రెండువేల నోటు చూడక ఏడాది దాటిందనే సమాధానం వినిపిస్తోంది.రెండు వేల నోట్లని బ్యాంకుల్లో మార్చుకునే అవకాశాన్ని ఆర్బీఐ కల్పించింది. నేటి నుంచి రూ.20 వేల(పది నోట్లు) చొప్పున ఎటువంటి ప్రూఫ్ లేకుండా మార్చుకోవచ్చని, వ్యాపారులైతే వారి బిజినెస్ డీటైల్స్?ఆధారంగా ఖాతాల్లో జమ చేసుకునే అవకాశం ఉంది. అయినప్పటికీ జనం వద్ద నుంచి వ్యాపారులు 2 వేల నోట్లను తీసుకోవడం లేదు. వాటిని తీసుకుని తమ వద్ద జమ చేసుకుని, ఆపై అకౌంట్‌లో ఎక్కువ డబ్బులు ఉంటే రిస్క్ అవుతుందేమోనని భయపడి కొందరు తీసుకోవడం లేదు.రూ.2 వేల నోటును ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్బీఐ ప్రకటించిన మరుక్షణం నుంచి సిటీలోని హోల్?సేల్ మార్కెట్లలో ఎక్కడ కూడా ఆ నోట్లను తీసుకోవడం లేదు. బేగంబజార్, ఉస్మాన్ గంజ్, చార్మినార్, జగదీశ్ మార్కెట్, సికింద్రాబాద్ సీటీసీ, రాణిగంజ్ తదితర బడా మార్కెట్లలో ఈ నోట్లను అస్సలు యాక్సెప్ట్ ?చేయడం లేదు. ఈ మార్కెట్లలోని కొందరు వ్యాపారులు సాధారణ సమయంలోనే ఆన్?లైన్ పేమెంట్లను తీసుకోరు. ఎంత పేమెంట్ అయినా క్యాష్ మాత్రమే తీసుకునేవారు. ఇప్పుడు రెండువేల నోటుని కూడా తీసుకోవడం లేదు.గతేడాది నుంచి రెండు వేల నోట్లు చాలా తక్కువగా వస్తున్నాయి. కొన్ని రోజులపాటు ఆ నోట్లు కనిపించనే లేదు. కానీ నోట్ల ఉపసంహరణ ప్రకటన వచ్చినప్పటి నుంచి వినియోగదారుల నుంచి ఎక్కుగా వస్తున్నాయి. బ్యాంకుల్లో మార్చుకునే అవకాశం ఉండటంతో గిరాకీ ఎందుకు పోగొట్టుకోవాలని ఆ నోట్లను తీసుకుంటున్నాం.

# సిటీలో మంచినీటి కొరత

**హైదరాబాద్ :**



ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే సూర్యుడు మండిపోతున్నాడు. దీంతో గ్రేటర్? హైదరాబాద్ వ్యాప్తంగా మంచినీటి వినియోగం బాగా పెరిగింది. గతేడాది వేసవిలో అత్యధికంగా 550 ఎంజీడీ (మిలియన్ గ్యాలన్స్ పర్ డే)ల నీటిని వాటర్ ?బోర్డు సప్లై చేయగా, ఈసారి 570 ఎంజీడీల నీటిని సప్లై చేస్తున్నామని వాటర్ ?బోర్డ్ ?అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న డిమాండ్ కు సరిపడా సప్లయ్ చేస్తున్నామని అంటున్నారు. కానీ గ్రౌండ్ లెవల్?లో పరిస్థితి వేరేలా ఉంది. అనేక కాలనీల్లో నీటి కోసం జనం ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లో సరిపడా నీరు సరఫరా కాకపోవడంతో జనం ఆందోళనకు గురవుతున్నారు. నీళ్లు ఎప్పుడొస్తాయోనని నల్లాల వద్ద నిరీక్షిస్తున్నారు. కొన్ని కాలనీలకు వాటర్?బోర్డు ట్యాంకర్లు రాగానే నీటి కోసం జనం ఎగబడుతున్నారు. కొండాపూర్, బోరబండ, గచ్చిబౌలి, మియాపూర్, కేపీహెచ్‌బీ, ప్రగతినగర్, నిజాంపేట, మన్సూరాబాద్, మౌలాలి, బహదూర్ పురా, సీతాఫల్ మండి, బండ్లగూడ జాగీర్, మూసాపేట?తదితర ప్రాంతాల్లో నీటి కష్టాలు తీవ్రంగా ఉన్నట్లు అక్కడి ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. బోరబండలోని బాబాసాయిల నగర్?లో నెలకు 8 సార్లు మాత్రమే నీరు సరఫరా అవుతోందని షేక్ ఫదీద్ అనే సిజిజన్ వాటర్?బోర్డ్?కు ట్వీట్ చేశాడు. ఫిర్జాదీగూడలో నాలుగు రోజులకోసారి వస్తున్నాయని, నాలుగు నెలలుగా ఇదే సమస్య ఉందని మురళి అనే మరో వ్యక్తి ట్వీట్ చేశాడు. ఇలా ప్రతిరోజు వాటర్?బోర్డుకు వందల్లో ఫిర్యాదులు వస్తున్నాయి. నీళ్లు ఎప్పుడు వస్తాయో కరెక్ట్ టైమ్ లేకపోవడం, సప్లై జరుగుతున్న సమయంలో లో ప్రెషర్?తో రావడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. మోటార్లు పెట్టకపోతే నీళ్లు సరిగా రావడం లేదని, దీంతో నల్లాలకు మోటార్లు పెట్టాల్సి వస్తున్నదని చెచెబుతున్నారు. లో ప్రెషర్ వస్తున్న ప్రాంతాలపై అధికారులు దృష్టిపెట్టడం లేదు. సమస్య తీవ్రమైతే తప్ప బూస్టర్లను ఏర్పాటుచేయడం లేదు. ప్రతి అసెంబ్లీ సమావేశాల్లో సిటీలోని నీటి సమస్యపై ప్రభుత్వాన్ని ఎంఐఎం ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తూనే ఉన్నారు. వేసవికి ముందు జరిగిన బడ్జెట్?సమావేశాల్లోనూ మలక్ పేట ఎమ్మెల్యే అబ్దుల్లా నీటి సమస్యపై ప్రశ్న లేవనెత్తారు. తమ నియోజకవర్గంలో నీటి కోసం జనం ఇబ్బందులు పడుతున్నారని, వాటర్ బోర్డు సరిగ్గా సప్లై చేయడం లేదని చెప్పారు. రానున్న రోజుల్లో సమస్య లేకుండా చూడాలని కోరారు. మరికొందరు కూడా ఇదే అంశంపై మాట్లాడారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ లోనూ కార్పొరేటర్లు నీటి సమస్యలపై ప్రశ్నిస్తున్నప్పటికీ వాటర్?బోర్డ్ అధికారుల నుంచి సరైన సమాధానం రావడం లేదు. దీనిపై కార్పొరేటర్లు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# నాని మాటలకు అర్థాలే... వేరులే

**విజయవాడ :**



విజయవాడ ఎంపీ కేశినేని నాని మాటల వెనుక ఆంతర్యం ఏమిటో తెలియక టీడీపీ నేతలు తలలు పట్టుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీలో ఉంటూ వైసీపీ నేతల్ని పొగడటం, పార్టీ నేతల్ని ఇరుకున పెట్టేలా కామెంట్లు చేయడం ఆయనకే చెల్లిందని ఆ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. వరుసగా రెండుసార్లు విజయవాడ ఎంపీగా గెలిచిన కేశినేని నానికి ముచ్చటగా మూడో సారి టీడీపీ టిక్కెట్ దక్కుతుందో లేదోననే అనుమానం అందరిలోను ఉంది. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లాలో కేశినేని నానికి ప్రత్యేకంగా ఓ వర్గమంటూ మిగలకుండా పోయింది. నాని తీరుతో విభేదించే వాళ్లు, వ్యతిరేకించే వాళ్లంతా ఏకమై నానిని ఓడించాలని శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో విజయవాడ ఎంపీ టిక్కెట్ కోసం సొంత తమ్ముడి నుంచి కూడా నాని పోటీ ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో వైసీపీ నాయకుల్ని పొగుడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.ఎన్టీఆర్ జిల్లాలో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావుతో పాటు ఆయన సోదరుడు ఎమ్మెల్సీ అరుణ్ కుమార్‌లపై టీడీపీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. ఎమ్మెల్యే సోదరుల్ని వసూల్ బ్రదర్స్ అంటూ ప్రచారం చేస్తోంది. ఈ క్రమంలో కేశినేని నాని మొండితోక సోదరుల్ని పొగడ్తలతో ముంచెత్తడం చర్చనీయాంశంగా మారింది.వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వకపోతే కేశినేని భవన్‌లో కూర్చొని బెజవాడ ప్రజలకు సేవ చేస్తానన్నారు. రాజకీయాల్లో తాను, తన కుటుంబం జీవితాంతం ఉండాలని భావించే వ్యక్తిని కాదని, మంచి పనులు ఎవరు చేస్తే వాళ్ళని అభినందిస్తానని చెప్పుకొచ్చారు. వైసీపీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ నాలుగేళ్లుగా తనకు తెలుసని, మొండితోక సోదరులు మంచి చేస్తున్నారు కాబట్టి ప్రశంసించానని చెప్పారు. తనకు తెలిసి మొండి తోక బ్రదర్స్ మంచి వాళ్ళని పేర్కొన్నారు.ఇంతవరకు బాగానే ఉన్నా ఇసుకలో వాటాలు, మైనింగ్‌లో వాటాలు ఇవ్వకపోతే ధర్నా బ్లాక్ మెయిలింగ్ వంటి రాజకీయాలు తాను చేయనన్నారు. నందిగామ సిట్టింగ్ ఎమ్మెల్యేను ఆయన సోదరుడిని ఎంపీ నాని పొగడటం వెనుక మాజీ మంత్రి దేవినేని ఉమాను టార్గెట్ చేసినట్లు కనిపిస్తోంది. నందిగామలో దేవినేని ఉమా శిష్యురాలు తంగిరాల సౌమ్య గతంలో ఎమ్మెల్యేగా పనిచేశారు. ఉమా వర్గాన్ని ఇష్టపడటం ఇష్టం లేక వైసీపీ ఎమ్మెల్యేను ఎంపీ నాని పొగిడినట్లు కనిపిస్తోంది.బెజవాడ పార్లమెంట్‌కు ఎవరు మంచి చేస్తే వాళ్ళతో కలుస్తానని, "తెలంగాణ కోసం గొంగళి పురుగును ముద్దాడుతానని కేసీఆర్ అన్నారని, నేను బెజవాడ పార్లమెంట్ అభివృద్ధి కోసం ముళ్ళ పందితో అయినా కలుస్తానని చెప్పారు. ఎంపీగా పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి చేయాలంటే అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు సహకరించాలని వైసీపీలో ఉన్నా ఎమ్మెల్యేలు ఉదయ భాను , మొండి తోక సమన్వయం చేసుకోవటం వల్ల ఎంపీ ల్యాడ్ నిధులు ఇచ్చి పనులు చేస్తున్నానని తెలిపారు.కేశనేని నానికి 2014ఎన్నికల్లో చివరి నిమిషంలో టీడీపీ టిక్కెట్ లభించింది. అప్పట్లో సుజనా చౌదరి వంటి వారు ఆయనకు సహకరించడంతో పాటు, నాని ఒత్తిళ్లు కూడా ఫలించాయనే ప్రచారం ఉంది. 2019లో అనివార్యంగా ఆయనకు టిక్కెట్ కేటాయించాల్సి వచ్చింది. ఈసారి మాత్రం బెజవాడ ఎంపీ స్థానానికి టీడీపీలో గట్టిపోటీ నెలకొంది. పార్టీ అధిష్టానం కూడా నాని వ్యవహార శైలితో విసిగిపోయి ఉండటంతో పెద్దగా ఖాతరు చేయడం లేదు.రాష్ట్రమంతటా టీడీపీ ఓటమి పాలైనా వ్యక్తిగత ఇమేజ్ వల్ల రెండోసారి గెలిచానని కేశినేని భావిస్తున్నారని సన్నిహితులు చెబుతుంటారు. ఈ క్రమంలోనే పార్టీ పెద్దల్ని సైతం ఖాతరు చేయకుండా బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారని అనుమానిస్తున్నారు. మరోవైపు ఎంపీ కేశనేని నాని తన గెలుపుకు కారణమయ్యారని నందిగామ వైసీపీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు చెబుతున్నారు. ఎన్నికలకు ముందు కేశినేని నాని ఎవరో తనకు తెలియదని, నియోజక వర్గం అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు.కేశినేని నాని మాత్రం టీడీపీని ఇరుకున పెట్టడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నట్లు కనిపిస్తోంది. టీడీపీ అధిష్టానం కేశనేని చిన్నికి ప్రోత్సాహం ఇవ్వడం గిట్టకే నాని ఇలా చేస్తున్నట్లు కనిపిస్తోంది. వైసీపీ ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్న చోట ఎంపీ నిధుల్ని కేటాయించి సొంత పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు.

## గుడిసెల తొలగింపుతో ఉద్రిక్తత

**మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో సర్వే నెంబర్ 255/1 ప్రభుత్వ భూముల్లో పేదలు వేసుకున్న గుడిసెలను బుధవారం ఉదయమే రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పోలీసు బలగాలతో వచ్చి తొలగించారు. దీంతో రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో గుడిసె వాసుల మధ్య వాగ్వివాదం జరిగి తోపులాటకు దారితీసింది. కొద్ది సేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పోలీసులు ఇక్కడి నుంచి వెనుతిరిగి పోవాలంటూ గుడిసె వాసుడు వేణు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. బలవంతంగా పోలీసులు అతన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. గుడిసెలను తొలగిస్తున్న అధికారులను గుడిసె వాసులు అడ్డుకొని ఆందోళన చేస్తున్నారు.

## భారీ వర్షాలకు ధాన్యం నీటిపాలు

**మెదక్**

మనోహరాబాద్ లో పడిన వానలు రైతులను నిండా ముంచాయి. అకస్మాత్తుగా కురిసిన భారీవర్షానికి ధాన్యం కొట్టుకుపోయింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అరబెట్టడానికి స్థలం లేకపోవడంతో రైతులు రోడ్డుపై ఆరబెట్టుకున్నారు. వర్షాల నేపథ్యంలో వరదకి పక్కనే ఉన్న కలువలోకి ధాన్యం కొట్టుకుపోయింది. ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు తిప్పలు పడ్డారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**నిర్మల్**



నిర్మల్ జిల్లా బైంసా పట్టణ కేంద్రంలో వ్యవసాయ శాఖ ఏ డి ఏ వీణ, పట్టణ సీఐ శీను ఫర్టిలైజర్ షాప్ లను తనిఖీ చేశారు. మరోవైపు, బైంసా మండలంలోని పలు గ్రామాలలో రూరల్ సీఐ చంద్రశేఖర్ తనిఖీలు నిర్వహించారు. ఏడీఏ వీణ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చిరించారు. రైతులు విత్తనాలు తీసుకునే ముందు అవి నకిలీ విత్తనాలా, ఒరిజిలా అని తెలుసుకొని తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్నారని సమాచారం వస్తే పోలీసుల కైనా లేక అగ్రికల్చర్ అధికారులకైనా తెలియపరచాలని అన్నారు. రైతులు విత్తనాలు,ఎరువుల కొనుగోలు సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పత్తి, కంది సాగు రైతులు ఏవోల. ఏఈవోల సలహాలను పాటించాలన్నారు. రైతులు ఖరీదు చేసిన ప్రతీ దానికి రసీదు ఇవ్వాలని దుకాణా యజమానులను ఆదేశించారు. ఆమె వెంట బైంసా ఏవో రామచంద్రనాయక్, పట్టణ సీఐ శీను పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్సు, లారీ ఢీ..ఒకరికి గాయాలు

**నెల్లూరు**

నెల్లూరు ఎన్టీఆర్ నగర్ సమీపంలో ఎస్విజిఎస్ కాలేజ్ ఎదురుగా హైవేపై ప్రైవేట్ ట్రావెల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఒకదానికొకటి బస్సు. లారీలు ఢీకొన్నాయి. దాంతో బస్సులో ప్రయాణిస్తున్న ఒకరికి కాలు విరగడంతో అంబులెన్స్ లో హాస్పిటల్ తరలించారు. హైవేపై రోడ్డుకి అడ్డంగా లారీలు ఉండడంతో సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది ఈ ప్రమాదానికి ప్రైవేట్ ట్రావెల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణమని ప్రయాణికులు చెప్తున్నారు.

## పోలీసు అవగాహన కార్యక్రమం

**మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కొమ్ములవంచ గ్రామంలోని జాగృతి పోలీస్ కళా బృందాంచే ఎస్పీ ఆదేశాల మేరకు తొర్రూర్ డియస్పి,నర్సింహులపేట ఎస్ఐ మంగిలాల్ అధ్వర్యంలో కోమ్ములవంచ గ్రామంలోని గుట్కా,సైబర్ నేరాలు,మంత్రాలు, గుడుంబా,చేడు వ్యాసనాల పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరోజు వేంకటేశ్వర్లు,ఉపసర్పంచ్ లక్ష్మి నారాయణ,ఎంపిటిసి, వార్డు సభ్యులు,బీఆర్ఎయస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దోనికని రామన్న,నాయకులు తోట సురేష్,కరోబార్ షఫీ,రామాచారి,వేణుగోపాలాచారి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తుళ్లూరులో పోటా పోటీ ర్యాలీలు

**గుంటూరు:**

తుళ్లూరులో ఉద్రిక్తత నెలకొంది. అధికార, ప్రతిపక్షాలు ర్యాలీలకు పిలుపునిచ్చిన వేళ పోలీసులు అప్రమత్తమయ్యారు. 144 సెక్షన్ విధించారు. ఆర్-5 జోన్‌కు వ్యతిరేకంగా ఓ వర్గం, దాన్ని సమర్థిస్తూ మరో వర్గం ర్యాలీ చేసేందుకు యత్నించారు. ఆర్-5 జోన్‌ను వ్యతిరేకిస్తూ గుంటూరు జిల్లా తుళ్లూరులో తెనాలి శ్రావణ్ కుమార్ నిరసన చేపట్టారు. దీక్షకు పిలుపునిచ్చారు. ఆ టైంలోనే వైసీపీ మద్దతు దారులు ఆర్-5 జోన్‌లో ఇళ్లు కేటాయింపును సమర్థిస్తూ కృతజ్ఞత ర్యాలీకి ప్లాన్ చేశారు. బైక్ ర్యాలీ చేయాలని నిర్ణయించారు. ఇలా ఇరువర్గాల ర్యాలీలతో పరిస్థితి అదుపు తప్పుతుందని గ్రహించిన పోలీసులు ఎంట్రీ ఇచ్చారు. తుళ్లూరులో 144 సెక్షన్ వధించారు. పోలీసుల యాక్ట్ 30 అమల్లో ఉందని ప్రజలకు తెలియజేశారు. పక్కనే ఉన్న అమరావతి రైతుల దీక్ష శిబిరాన్ని కూడా పోలీసులు తమ ఆదీనంలోకి తీసుకున్నారు. భారీ సంఖ్యలో ఆ ప్రాంతంలో మోహరించిన పోలీసులు ఎవర్నీ ఎటు కదలనీయకుండా చేశారు. నిరసన చేస్తున్న వారిని, దీక్షకు కూర్చున్న వారిని అరెస్టు చేశారు.

# ఆత్మకూరు నుంచే ఆనం పోటీ...

**నెల్లూరు :**



ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డిని వైసీపీ బహిష్కరించిన తర్వాత ఆయన దాదాపుగా సైలెంట్ గా ఉంటున్నారు. అయితే హడావిడి లేకుండా తన పని తాను చేసుకుపోతున్నారు. శుభకార్యాలకు వెళ్లడం, పరామర్శలకు వెళ్తూ నాయకులం దర్నీ కలసి మాట్లాడు తున్నారు. ఇప్పటి వరకూ తాను టీడీపీ తరపున పోటీ చేసే విషయాన్ని ఎక్కడా బహిరంగ పరచలేదు ఎమ్మెల్యే ఆనం. కానీ తొలిసారి ఆయన టీడీపీ తరపున పోటీ చేస్తానని ప్రకటించేశారు. అయితే ఆత్మీయుల వద్దే ఆయన ఆ మాట చెప్పారు కానీ బహిరంగ ప్రకటన చేయలేదు. టీడీపీ తరపునే పోటీ చేస్తానన్నారు, ఎంపీగా కాదు, ఎమ్మెల్యేగానే పోటీ చేస్తానని క్లారిటీ ఇచ్చారు. అయితే నియోజకవర్గం మాత్రం ఫైనల్ చేయలేదు ఆనం. గతంలో ఆత్మకూరు నియోజకవర్గం నుంచి గెలిచి వైఎస్సార్ హయాంలో మంత్రిగా పని చేశారు ఆనం రామనారాయణ రెడ్డి. ఆ తర్వాత కాంగ్రెస్ నుంచి అదే నియోజక వర్గం తరపున బరిలో దిగి మేకపాటి గౌతమ్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. 2019లో వెంకటగిరికి వెళ్లారు. అక్కడ వైసీపీ అభ్యర్థిగా గెలిచారు. కానీ పార్టీలో ఇమడలేకపోయారు. అభివృద్ధికి నిధులు లేకుండా కట్టడి చేయడం, నియోజకవర్గంలో ఎమ్మెల్యేలకు పూర్తి స్థాయిలో పెత్తనం లేకపోవడం, ఉన్నా పనులు చేయించుకోలేని పరిస్థితి రావడంతో ఆయన పార్టీపై ఘాటు వ్యాఖ్యలు చేసి బయటకొచ్చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ కి పాల్పడ్డారనే నెపంతో ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది వైసీపీ. అప్పటినుంచి ఆయన మళ్లీ వెంకటగిరికి వెళ్లలేదు. నెల్లూరులోని తన ఇంట్లోనే ఉంటున్నారు. అడపా దడపా ఆత్మకూరుపై ఫోకస్ చేస్తున్నారు. అక్కడ జరిగే శుభకార్యాలకు వెళ్తున్నారు. పరామర్శలకు ముందుంటున్నారు. తాజాగా ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని వరికుంట పాడుకి వచ్చిన ఆనం.. మాజీ ఏఎంసీ ఛైర్మన్ అంద్రా నాగిరెడ్డి ఇంటిలో మీడియాతో మాట్లాడారు. జిల్లాలో అన్ని స్థానాలు టీడీపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఆఖరులో ముందస్తు ఎన్నికలు ఉండొచ్చని చెప్పారు ఆనం. సరిగ్గా ఎన్నికల ముందు 60 శాతం మంది వైసీపీ ఎమ్మెల్యేలు టీడీపీలో చేరతారని చెప్పారు. ఇంకా ఏడాది అధికారం ఉంది కాబట్టి, కొంత మంది వారి పనుల దృష్ట్యా తాత్కా లికంగా వైసీపీలో ఉంటున్నారని వివరిం చారు. ఈసారి నెల్లూరు జిల్లాలో టీడీపీ క్లీన్‌స్వీప్ చేస్తుందన్నారు. చంద్రబాబు ఆదేశాలతో ఎక్కడి నుంచి అయినా పోటీ చేస్తానన్నారు. అంటే టీడీపీలో చేరేందుకు తాను సుముఖంగా ఉన్నాననే సంకేతాలు పంపించారు ఆనం. దాదాపుగా ఆయనకు టీడీపీలో టికెట్ ఖరారైందని, అది కూడా ఆత్మకూరు నుంచే అనే ఊహాగానాలు వినపడుతున్నాయి. వైసీపీ బహిష్కృత నలుగురు ఎమ్మెల్యేలలో ముగ్గురు దాదాపుగా టీడీపీ గూటికి చేరుకున్నట్టే కనపడుతోంది. నెల్లూరులోని ముగ్గురు ఎమ్మెల్యేలలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ముందుగా తన తమ్ముడిని టీడీపీలోకి పంపించి లైన్ క్లియర్ చేసుకున్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కూడా స్థానిక టీడీపీ నాయకులతో సఖ్యత పెంచుకుంటున్నారు. ఏ క్షణంలో అయినా ఆయన టీడీపీవైపు వచ్చేస్తారని టాక్. ఇక ఆనం రామనారాయణ రెడ్డి కూడా దాదాపుగా టీడీపీ తరపున పోటీ చేయడానికే ఇష్టం చూపిస్తున్నారు. ఆమధ్య జనసేన, బీజేపీ అంటూ ఊహాగానాలు వినిపించినా.. తాజాగా ఆయన టీడీపీకే మొగ్గు చూపిస్తున్నట్టు తెలుస్తోంది. చంద్రబాబు ఆదేశించిన తర్వాత నియోజకవర్గం ఖరారవుతుందని ఆయన సన్నిహితులతో చెబుతున్నారు. దీంతో నెల్లూరు జిల్లాలో బహిష్కృత ముగ్గురు ఎమ్మెల్యేలు టీడీపీ గూటికి చేరుకుంటున్నారని స్పష్టమై పోయింది.

# భీమవరం... ఎవరకి వరం

**ఏలూరు :**

పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రంగా, నర్సాపురం లోక్‌సభ పరిధిలో కీలకమైన అసెంబ్లీ సెగ్మెంట్‌గా పేరున్న సీటు భీమవరం. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పోటీ చేయడంతో ఒక్కసారిగా అందరి పొలిటికల్ అటెన్షన్ భీమవరం వైపు మళ్ళింది. అప్పుడు గెలుపు ఓటముల సంగతి వేరే స్టోరీ. తిరిగి మరోసారి ఎన్నికలు సమీపిస్తున్న టైంలో? ఇక్కడ పొలిటికల్ హీట్ పెరిగిపోతోంది. టీడీపీ, జనసేన మధ్య పొత్తు లాంఛనమేనన్న వాతావరణం ఏర్పడటంతో ఇప్పుడు ఈ సీటు మీద పీటముడి బిగుసుకుంటోంది. పవన్‌కళ్యాణ్ మళ్ళీ భీమవరం నుంచే పోటీ చేస్తారా? లేదా ? అన్న విషయంలో క్లారిటీ లేదు. ఆయన అయితే? ఓకే.. కాని పక్షంలో ఇక్కడ పొత్తుల గొడవ పీక్స్‌కు చేరి రచ్చ రంబోలా అయ్యేలా ఉంది. పవన్ పోటీ చేయకుంటే ఈ సీటు మాకు కావాలంటే? మాకే కావాలంటూ స్థానిక టీడీపీ, జనసేన నేతలు జుట్లు పట్టుకునేందుకైనా సిద్ధమేనని అంటున్నారట.గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ భీమవరం నుంచి ఖచ్చితంగా గెలుస్తారని భావించింది లోకల్ కేడర్. కాపు ఓటు బ్యాంకు ఎక్కువగా ఉండటం, చివరి నిమిషంలో టిడిపి నాయకులు జనసేనకు సహకరించడం లాంటి ప్రయత్నాలు జరిగినా జనసేనాని గట్టెక్కలేకపోయారు. దాంతో ఈసారి ఎలాగైనా ఇక్కడ పిడికిలి బిగించాలన్న కసితో ఉన్నారు జన సైనికులు. అందుకే?వచ్చే ఎన్నికల్లో మరోసారి పవనే పోటీచేయాలని కోరుతున్నారు. కానీ.. ఈవిషయంలో అట్నుంచి స్పష్టత లేదు. ఒకవేళ ఆయన గనుక ఇక్కడ పోటీ చేయకుంటే?ఈ సీటు ఎవరికి వస్తుందన్నదే ఇప్పుడు హాట్ టాపిక్. పొత్తులపై జనసేన ఇప్పటికే క్లారిటీ ఇచ్చింది. అటు పవన్ కళ్యాణ్ భీమవరం నుంచి తిరిగి పోటీ చేస్తే తమవైపు నుంచి పూర్తి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని టీడీపీ మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చెప్పేశారు. కానీ? పవన్ పోటీ చేయకుంటే మాత్రం తానే బరిలో ఉంటానని కూడా కుండబద్దలు కొట్టేశారాయన. 2009లో కాంగ్రెస్ నుంచి, 2014లో టిడిపి నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన రామాంజనేయులుకు నియోజకవర్గంలో పట్టు ఉంది. టీడీపీ నుంచి ఆయన పోటీచేస్తే విజయం తేలికవుతుందన్న ధీమా క్యాడర్‌లో కూడా ఉంది. ఇదే సమయంలో జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు భీమవరం టికెట్ ను ఆశిస్తున్నారు. పవన్ పోటీ చేయకున్నా సరే? ఈ సీటు జనసేనకే కావాలని? బరిలో దిగేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెబుతున్నారాయన. ఈసారి భీమవరంలో జనసేన జెండా ఎగరేసి పోగొట్టుకున్న చోటే వెదుక్కుంటామంటున్నారు.దీంతో టీడీపీ, జనసేన స్థానిక నేతల మధ్య కోల్డ్‌వార్ మొదలైపోయింది.రెండు పార్టీల నుంచి టిక్కెట్స్ ఆశిస్తున్న అభ్యర్థులు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. ఈసారి భీమవరం సీటు మనమే తీసుకుందాం అంటూ?తమ పార్టీల పెద్దల మీద వత్తిడి తీసుకువచ్చే ప్రయత్నాల్లో ఉన్నారు. పవన్ పోటీ చేస్తే ఏ గొడవా లేదు. ఆయన కాదంటే మాత్రం స్థానికంగా పొత్తు బంధం తేడా కొట్టడం ఖాయమన్నది లోకల్ టాక్. ఎందుకంటే? ఇటు జనసేనకు ఇస్తే?.టీడీపీ సహకారంపై అనుమానాలున్నాయి. అటు టీడీపీకి ఇచ్చినా?జనసేన ఓట్లు ఎంతవరకు ట్రాన్స్‌ఫర్ అవుతాయోనన్న డౌట్స్ గట్టిగానే ఉన్నాయి. ఈ గొడవలో? పిట్ట పోరు పిట్టపోరు పిల్లి తీర్చినట్టు పరిస్థితి వైసీపీకి అనుకూలంగా మారుతుందన్న విశ్లేషణలు సైతం ఉన్నాయి. పవన్‌కళ్యాణ్ నిర్ణయాన్ని బట్టి భీమవరం పరిస్థితులు ఎలా మారతాయో చూడాలి.

# బీరుతో మంగళ స్నానం...

**మహబూబ్ నగర్ :**

సోషల్ మీడియాలో వైరల్ అవ్వాలనో, ఒక్కరోజులో పాపులార్ అయిపోవాలనో.. తెలియదు కానీ కొందరు వ్యక్తులు దిగజారి పోతున్నారు. పిచ్చి పిచ్చి చేష్టలు చేస్తున్నారు. ఫలితంగా.. పాపులారిటీ సంగతి పక్కన పెడితే తీవ్ర విమర్శల పాలవు తున్నారు. జనాలతో తిట్లు తింటు న్నారు. తాజాగా నాగర్ కర్నూలు జిల్లాలో జరిగిన ఓ ఘటన అందరినీ షాక్ కి గురి చేసింది. ఇలా తయ్యారేంటి రా బాబూ అని తల పట్టుకునేలా చేసింది. ఇంతకీ వారు ఏం చేశారో తెలుసా.. బీర్ తో మంగళస్నానం చేయించారు.నాగర్ కర్నూల్ జిల్లా ఐతోల్ గ్రామంలో జరిగిన ఓ హాల్దీ ఫంక్షన్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అదే సమయంలో తీవ్ర విమర్శలకు తావిచ్చింది. సాధార ణంగా మంగళస్నానం అంటే పసుపు నీళ్లతో చేయిస్తారు. కానీ, వారు ఏకంగా బీరుతో మంగళస్నానం చేయించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.వాళ్లు వెరైటీ కోసం ఇలా చేశారో లేక పాపులారిటీ కోసం చేశారో తెలియదు కానీ.. తీవ్రంగా విమర్శలైతే వస్తున్నాయి. వారు చేసిన పనిని అంతా తప్పుపడుతున్నారు. అత్యంత పవిత్రంగా జరగాల్సిన మంగళస్నానం బీరుతో చేయించడం దారుణం అంటున్నారు. పెళ్లి కార్యక్రమం రోజురోజుకు కొత్త పోకడలకు దారితీస్తోందని, ఇది కరెక్ట్ కాదని మండిపడుతున్నారు. ఇదేం సంప్రదాయం అంటూ ఫైర్ అవుతున్నారు. కామెడీకి కూడా ఇలాంటివి ఎంకరేజ్ చేయడం సరికాదంటున్నారు.ఈ రోజుల్లో.. కాస్త వెరైటీ కోసమో, ట్రెండ్ కోసమో పెళ్లి వేడుకలు కొత్త పుంతలు తొక్కడం కామన్ గా మారింది. ఫొటో షూట్ల దగ్గరి నుంచి పెళ్లితంతు వరకు ప్రతిదీ కొత్తగా ఉండాలనే ఆలోచిస్తున్నారు. ఈ క్రమంలో సంప్రదాయాలకి విరుద్ధంగా వ్యవహరిస్తూ విమర్శల పాలవుతున్నారు. పెళ్లి అంటూ ఎంతో పవిత్రంగా, పూర్తి సంప్రదాయ బద్ధంగా జరగాల్సిన తంతు అని పెద్దలు గుర్తు చేస్తున్నారు.మంగళస్నానం.. పెళ్లి వేడుకలో అత్యంత ముఖ్యమైన, పవిత్ర మైన కార్యం అని, అలాంటిది బీరుతో మంగళస్నానం చేయించడం సంప్రదాయానికి విరుద్ధం అంటున్నారు. ఇలా చేయడం అపవిత్రం అంటున్నారు. ఇలాంటి వాటిని ఎవరూ ప్రోత్సహించవద్దని పెద్దలు సూచిస్తున్నారు.

## పది కోట్లతో లాల్ దర్వాజ అభివృద్ధి

**హైదరాబాద్**

చాంద్రాయణగుట్ట నియోజకవర్గ పరిధిలోని ఉప్పుగూడ లో 5 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న మల్టి పర్పస్ నిర్మాణ పనులు మంత్రి శ్రీనివాస్ యాదవ్ బుధవారం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ చాంద్రాయణగుట్ట నియోజకవర్గ పరిధిలో 4 మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ లు మంజూరు చేసాం. సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అత్యంత ఘనంగా బోనాల ఉత్సవాలు జరుపుతున్నాం. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలనేది ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం. ప్రజల మధ్య విబేధాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్న పార్టీల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

## వివేక హత్యపై విమలారెడ్డి వ్యాఖ్యలు

**కర్నూలు**

మాజీ మంత్రి వైఎస్ కూతురు సునిత వెనుక దుష్టశక్తులు వున్నాయని సునిత మేనత్త విమలా రెడ్డి అన్నారు. మృతుడు వివేకాకు ఆమె స్వయానా సోదరి. బుధవారం విమలారెడ్డి కర్నూలు అసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎంపి అవినాష్ రెడ్డి తల్లి శ్రీలక్ష్మిని పరామర్శించారు. విమలా రెడ్డి మాట్లాడుతూ అవినాష్ రెడ్డికి ఏ పాపం తెలియదు అమాయకుడు. తప్పుచేయని వారిని జైల్లో పెట్టారని అన్నారు. వివేకాను చంపిన వారు బయట తిరుగుతున్నారు.. అవినాష్ రెడ్డిని టార్గెట్ చేసి వేధిస్తున్నారు. తన కుటుంబం ఎవరినీ హత్య చేయలేదని సునీత మొదట చెప్పారు. ఆ తర్వాత సునీత మాట మార్చారు, తప్పు అని చెప్పినందుకే సునీత మాతో మాట్లాడటం లేదు. ఆలస్యమైనా న్యాయం జరుగుతుంది,అవినాష్ కు ధైర్యం చెప్పడానికే నేను వచ్చానని విమలారెడ్డి వెల్లడించారు.

## ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు

**పార్వతీపురం మన్యం**

సాలూరులో పోస్ట్ ఆఫీస్ దగ్గర బస్సు ఎక్కుతుండగా కాలు జారీ బస్సు టైర్ కింద పడిన మహిళ బస్సు వెనక చక్రం ఆమె ఎడమ కాలు పై నుండి వెళ్ళిపోయింది. ఆమె పేరు కరెట్ల చిన్న తల్లి పంచాలి గ్రామానికి చెందినది పండుగ వారాలకు సాలూరు వచ్చి బొబ్బిలి వెళ్లడానికి బస్సు ఎక్కుతుండగా ఈ ప్రమాదం జరిగింది ప్రస్తుతం ఆమె పరిస్థితి సీరియస్ గా ఉండటం వలన సాలూరు ప్రభుత్వ ఆసుపత్రి నుండి విజయనగరం మహారాజా ఆస్పత్రికి అంబులెన్స్ లో తరలించారు.

## ఉద్యోగాల పేరుతో టోకరా

**గుంటూరు**

గత తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి గుంటూరు జిల్లా చిలకలూరిపేట వాస్తవ్యుల వద్ద 3 కోట్లు వసూలు చేశారన్న ఆరోపణలపై రాత్రి 10 గంటలకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సజ్జా అజయ్ ను చిలకలూరిపేట పోలీసులు అరెస్టు చేసారు. మొత్తం 3 కోట్ల రూపాయలు వసూళ్లు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి మిత్ర బృందంతో కలిపి మొత్తం మూడు కోట్ల రూపాయలు ఉంటుందని బాధితులు ఆరోపించారు.

## భారీగా అక్రమ బంగారం పట్టివేత

**హైదరాబాద్**

దేశవ్యాప్తంగా రోజుకో చోట దొంగ బంగారం పట్టుకుంటున్నారు పోలీసులు. బంగారం షేపులు మార్చి పొడిగా చేసి పేస్ట్ లో పెట్టి వివిధ రకాలుగా వారి తెలివిని ఉపయోగిస్తున్నారు కేటుగాళ్ళు. తాజాగా, శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు భారీగా బంగారాన్ని పట్టుకున్నారు. దుబాయ్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి నుంచి సుమారు రూ.1.81 కోట్ల విలువ చేసే 2.91 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఎమర్జెన్సీ లైట్లో బంగారాన్ని దాచి తీసుకొస్తుండగా గుర్తించిన కస్టమ్స్ అధికారులు ఆ ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. అతన్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. నిందితుడిని ఏపీలోని వైఎస్సార్ జిల్లా వాసిగా గుర్తించారు.

## రేవంత్ పై మండిపడ్డ షర్మిల

**హైదరాబాద్**

టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డిపై వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల మండిపడ్డారు. నాది ఆంధ్ర అయితే..మరి సోనియా గాంధీ ఎక్కడ..? సోనియా గాంధీ ఇటలీ కదా అని ప్రశ్నించారు. ఒక ప్రాంతాన్ని వదిలేసి.. సొంత వాళ్ళను కాదు అనుకొని... ఒక మహిళ పెళ్లి చేసుకున్నందుకు ..బిడ్డలను కానీ తనని తానే అంకితం చేస్తుంది మహిళ. ఇది మన దేశ సంస్కృతి ,గొప్పదనం. ఇంత గొప్ప సంస్కృతిని అర్థం చేసుకోవాలి అనుకుంటే సంస్కారం ఉండాలి. ఇంతటి సంస్కారం రేవంత్ రెడ్డికి లేదని ఆమె అన్నారు. నాకు చీర, సారే పెడతాడట.కానీ ఇక్కడ రాజకీయాలు చేయొద్దట. ఈ లెక్కన సోనియా గాంధీకి రేవంత్ రెడ్డికి చీర, సారే పెడతాం ..రాజకీయాలు చేయొద్దు అని చెప్పే దమ్ముందా. రేవంత్ రెడ్డి అభద్రతగా ఫీల్ అవుతున్నారు. నా వల్ల తన ఉనికి ఎక్కడ పోతుందో అని భయం. అందుకే రేవంత్ రెడ్డి ఇలా మాట్లాడుతున్నాడు. తెలంగాణ లో ఉన్న ఏకైక ప్రాంతీయ పార్టీ వైఎస్సార్టీపీ. తెలంగాణ అనే పదం ఉన్న పార్టీ వైఎస్సార్టీపీ. ప్రజా సమస్యల గురించి మాట్లాడుతున్న ఏకైక పార్టీ మాది. జై తెలంగాణ అనే దమ్ము ఉన్నది వైఎస్ షర్మిలకు మాత్రమే వేంది. జై తెలంగాణ అనే పదం రేవంత్ రెడ్డికి,కేసీఆర్ కి,మోడీకి ,సోనియా కు అనే హక్కు లేదు. రేవంత్ రెడ్డి అల్లుడు కూడా ఆంధ్రా అట. ముందు ఆ సంగతి ఏంటో చూడు రేవంత్ రెడ్డి అని ఆమె అన్నారు.

# కోదాడలో ట్రయాంగిల్ ఫైట్ తప్పదా

**నల్గొండ :**

తెలంగాణ, ఏపీ సరిహద్దుల్లో ఉండే కోదాడలో.. రాజకీయం రసవత్తరంగా మారింది. ఇంకొన్ని నెలల్లోనే ఎన్నికలు జరగనుండటంతో.. నియోజకవర్గంలో పొలిటికల్ హీట్ అమాంతం పెరిగిపోయింది. మరోసారి పోటీలో నిలిచేందుకు సిట్టింగ్ ఎమ్మెల్యే రూటు క్లియర్ చేసుకుంటుండగా.. ఆశావహులు కూడా తమ ప్రయత్నాల్లో బిజీ అయిపోయారు. ఇక.. గులాబీ పార్టీకి ఎలాగైనా చెక్ పెట్టాలని.. మిగతా పార్టీలు గట్టిగా ట్రై చేస్తున్నాయి. మరి.. విపక్షాల నుంచి టికెట్ రేసులో ఉన్న నేతలెవరు? కోదాడ సెగ్మెంట్‌లో ఈసారి కనిపించబోయే సీనేంటి?ఉమ్మడి నల్గొండ జిల్లాలో అన్ని నియోజకవర్గాలు ఒకెత్తయితే.. కోదాడ మాత్రం కాస్త డిఫరెంట్. తెలంగాణ సరిహద్దు సెగ్మెంట్ అయిన కోదాడలో.. ఏపీ రాజకీయాలు కూడా బాగా ప్రభావితం చేస్తాయ్. ఉమ్మడి జిల్లా మొత్తంలో.. సెటిలర్ల ఓట్ బ్యాంక్ ప్రభావం ఉన్న నియోజకవర్గం కూడా ఇదే. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలోని చాలా గ్రామాలు, పట్టణాల నుంచి.. వివిధ అవసరాల కోసం కోదాడకు రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇప్పటికీ.. అక్కడ ఏపీ, తెలంగాణ కలిసిన వాతావరణం కనిపిస్తుంటుంది. మొదట్నుంచి.. తెలంగాణవాదం తక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో కోదాడ ఒకటిగా చెబుతుంటారు. కానీ.. గత ఎన్నికల్లో తొలిసారి అది బ్రేక్ అయింది. అనూహ్యంగా.. గులాబీ జెండా ఎగిరిందనే అభిప్రాయం బలంగా ఉంది.1962లో ఏర్పడిన కోదాడ నియోజకవర్గానికి.. ఇప్పటివరకు 13 సార్లు ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్, తెలుగుదేశం అభ్యర్థులు చెరో ఐదు సార్లు గెలిచాయ్. మొట్టమొదటిసారిగా గత ఎన్నికల్లో.. అధికార బీఆర్ఎస్ తరఫున.. బొల్లం మల్లయ్య యాదవ్ గెలిచారు. కోదాడ నియోజకవర్గం పరిధిలో మొత్తం ఆరు మండలాలున్నాయి. అవి.. మునగాల, నడిగూడెం, కోదాడ, మోతె, చిలుకూరు, అనంతగిరి. వీటి పరిధిలో.. 2 లక్షల 25 వేల మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో బీసీల ఓట్ బ్యాంక్ అధికంగా ఉంటుంది. వీరిలో.. యాదవ సామాజికవర్గం ఓట్ బ్యాంక్ బలంగా ఉంది. అదే.. సిట్టింగ్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ . రాజకీయంగా బలపడేందుకు కారణమని చెబుతున్నారు.అదే విధంగా.. కోదాడ నియోజకవర్గంలో.. వెలమ, కమ్మ సామాజికవర్గం ఓటర్లు కూడా 30 వేలకు పైనే ఉంటారు.

వీళ్లంతా.. గతంలో తెలుగుదేశం ఓట్ బ్యాంక్‌గా ఉండగా.. ఇప్పుడు టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన బొల్లం మల్లయ్య యాదవ్‌కు అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. కోదాడ పట్టణం, మండల పరిధిలో.. సెటిలర్ల ఓటర్ల ప్రభావం అధికంగా ఉంది. ఈ ప్రాంతంలో ఉన్న టీడీపీ ప్రభావం కూడా తనకు అనుకూలంగా ఉంటుందని మల్లయ్య యాదవ్ అంచనా వేస్తున్నారు. అదేవిధంగా.. మునగాల, నడిగూడెం, మోతె మండలాల్లో సీపీఎం, చిలుకూరు మండలంలో సీపీఐ ప్రభావం కనిపిస్తుంది.నిజానికి కోదాడ నియోజకవర్గం.. మొదట కాంగ్రెస్‌కు.. తర్వాత తెలుగుదేశానికి కంచుకోటగా మారిపోయింది. గత ఎన్నికలకు ముందు టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన తర్వాత.. బొల్లం మల్లయ్య యాదవ్ కూడా సైకిల్ దిగి కారెక్కడంతో.. తెలుగుదేశం ఓట్ బ్యాంక్ అంతా బీఆర్ఎస్ వైపు మళ్లింది. దాంతో.. మల్లయ్య యాదవ్ తొలిసారి గులాబీ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి.. గెలుపు జెండా ఎగరేశారు. గత ఎన్నికల సమయంలో.. టీడీపీ టికెట్ ఆశించి భంగపడిన బొల్లం మల్లయ్యకు.. బీఆర్ఎస్ నుంచి ఊహించని ఆఫర్ వచ్చింది. చివరి నిమిషంలో కారు పార్టీ టికెట్ దక్కించుకొని.. అప్పటి పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి.. ఉత్తమ్ పద్మావతిపై గెలుపొందారు.కోదాడలో తొలిసారి గులాబీ జెండా ఎగరేసి సత్తా చాటారు. వాస్తవానికి.. అప్పటిదాకా బీఆర్ఎస్ కోదాడ ఇంచార్జ్‌గా ఉన్న శశిధర్ రెడ్డి అధికార పార్టీ నుంచి టికెట్ ఆశించారు. కానీ.. పరిస్థితులకు తగ్గట్లుగా గెలుపు గుర్రాన్ని సెలక్ట్ చేసి.. కేసీఆర్ తన రాజకీయ చాణక్యాన్ని ప్రదర్శించారు. మల్లయ్య యాదవ్‌కు టికెట్ ఇచ్చి.. కాంగ్రెస్‌ని దెబ్బకొట్టారు. అయితే.. ఇప్పుడు కోదాడ బీఆర్ఎస్‌లోనూ వర్గ పోరు కనిపిస్తోంది. పార్టీలో సీనియర్ల వర్గం, ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ వర్గం మధ్య.. ఆధిపత్య పోరు కనిపిస్తోంది. అయినా.. అవేవీ తనకు పెద్ద సమస్య కాదనే విశ్వాసంతో ఉన్నారు ఎమ్మెల్యే. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులతో పాటు ప్రజలు తన వైపే ఉన్నారన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు మల్లయ్య యాదవ్.సిట్టింగ్ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ధీమా ఇలా ఉంటే.. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పార్టీ నేత శశిధర్ రెడ్డి, కోదాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్ భర్త లక్ష్మీనారాయణ.. ఓ వర్గంగా ఏర్పడి.. ఎమ్మెల్యేకు దూరంగా ఉంటున్నారు. ఎలాగైనా రానున్న ఎన్నికల్లో వాళ్ల ముగ్గురిలో.. ఎవరో ఒకరు టికెట్ దక్కించుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. ఇక.. సూర్యాపట జడ్పీ ఛైర్‌పర్సన్‌గా ఉన్న గుజ్జ దీపిక భర్త యుగంధర్ రావు కూడా ఇప్పుడు కోదాడ బీఆర్ఎస్ టికెట్ రేసులోకి వచ్చారు. జిల్లా మంత్రి జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌తో ఉన్న సంబంధాలతో.. రాబోయే ఎన్నికల్లో పోటీకి సై అంటున్నారు. తన సామాజిక వర్గానికి చెందిన యుగంధర్ రావు సీన్‌లోకి వస్తే.. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు కూడా ఆయనకే మద్దతు తెలిపే అవకాశాలున్నాయి.ఈ పరిస్థితుల నేపథ్యంతో.. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న బొల్లం మల్లయ్య యాదవ్‌ని గనక అధిష్టానం మార్చాల్సి వస్తే.. గుజ్జ యుగంధర్ రావుకే తొలి ప్రాధాన్యం ఉంటుందని.. గులాబీ పార్టీ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అంగ, అర్థ బలం మెండుగా ఉండటంతో పాటు.. సూర్యాపేట జడ్పీ ఛైర్మన్‌గా యుగంధర్ రావు భార్య దీపిక ఉండటం, ప్రజల్లో క్లీన్ ఇమేజ్ పొందడంతో.. టికెట్ రేసులో ఆయన ముందుకొచ్చారు. గ్రూపు తగాదాలతో మల్లయ్య యాదవ్‌కు టికెట్ దక్కకపోతే.. అందరికీ ఆమోదయోగ్యమైన అభ్యర్థిగా.. యుగంధర్ రావుకే చాన్స్ రావొచ్చనే ప్రచారం జోరుగు సాగుతోంది.కోదాడ అసెంబ్లీ సెగ్మెంట్.. గతంలో టీడీపీ, కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉండేది. ప్రస్తుతం.. నల్గొండ ఎంపీగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి.. తొలిసారి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించింది ఇక్కడి నుంచే. అయితే.. 2009లో కొత్తగా ఏర్పడిన హుజూర్‌నగర్‌కు ఆయన వెళ్లడంతో.. తర్వాత కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు బలమైన నాయకత్వం లేదనే చర్చ జరిగింది. దాంతో.. 2014 ఎన్నికల్లో స్వయంగా తన సతీమణి పద్మావతిని.. కోదాడ బరిలో నిలిపారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఆ ఎన్నికల్లో ఆమె విజయం సాధించి.. ఎమ్మెల్యేగా కొనసాగారు. అయితే.. గత ఎన్నికల్లో మాత్రం స్వల్ప ఓట్ల తేడాతో పద్మావతి ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత.. చాలా మంది కాంగ్రెస్ ముఖ్య నేతలు.. బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. దాంతో.. గతంలో కంటే కోదాడలో కాంగ్రెస్ మరింత బలహీనపడిందే అభిప్రాయాలున్నాయి .పార్టీ గత వైభవాన్ని పొందాలంటే.. ఈసారి కోదాడ నుంచి కాంగ్రెస్ తరఫున ఉత్తమ్ కుమార్ రెడ్డి పోటీ చేయాలని.. క్యాడర్ బలంగా కోరుకుంటోంది. ఇప్పటికే.. హుజూర్ నగర్, కోదాడలో సర్వే చేయించిన ఉత్తమ్.. కోదాడ నుంచే పోటీకి మొగ్గు చూపుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నా.. కోదాడలో తానే పోటీ చేస్తానని ఉత్తమ్ పద్మావతి చెబుతున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అవినీతే తనను గెలిపిస్తుందని..

ప్రజలంతా స్థానిక ఎమ్మెల్యేపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని పద్మావతి అంటున్నారు. గత ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో కోదాడను చేజార్చుకున్న కాంగ్రెస్.. ఈసారి కచ్చితంగా విజయం సాధించేందుకు గట్టిగా ప్రయత్నిస్తోంది.మరోవైపు.. ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కోదాడలో కాంగ్రెస్ విజయంపై ఫుల్ కాన్ఫిడెంట్‌గా కనిపిస్తున్నారు. కాంగ్రెస్ హయాంలోనే.. ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని అంటున్నారు. రాబోయే ఎన్నికల్లో కోదాడలో హస్తం పార్టీకి 50 వేలకు పైనే మెజారిటీ వస్తుందని నమ్మకంగా చెబుతున్నారు ఉత్తమ్. ఒక్క ఓటు తగ్గినా తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పడం హాట్ టాపిక్‌గా మారింది.అయితే.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇప్పటికే కాంగ్రెస్ రెండు వర్గాలు వీడిందనే అభిప్రాయం పార్టీ క్యాడర్‌లో వ్యక్తమవుతోంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వర్గం ఒక వైపు.. పార్టీ సీనియర్ నేతల గ్రూప్ మరోవైపు అన్నట్లుగా.. కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో.. కోదాడలో ప్రముఖ విద్యావేత్త పందిరి నాగిరెడ్డి ఉత్తమ్ దంపతులతో సంబంధం లేకుండా.. కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో.. ఆయన కూడా టికెట్ ఆశిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇక. కోదాడ అసెంబ్లీ సెగ్మెంట్‌లో.. బీజేపీ, తెలుగుదేశం, బీఎస్పీల పరిస్థితి నామ మాత్రమే అని చెప్పొచ్చు. వామపక్ష పార్టీలు.. రెండు, మూడు మండలాలకే పరిమితమైపోయాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే సత్తా ఉన్నా.. అసెంబ్లీకి ఒంటరిగా పోటీ చేస్తే.. డిపాజిట్ కూడా దక్కే పరిస్థితి లేదు.ఓవరాల్‌గా కోదాడ నియోజకవర్గంలో.. ఈసారి కూడా బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే హోరాహోరీ పోటీ ఖాయంగా కనిపిస్తోంది. గత ఎన్నికల్లో సానుభూతి కలిసొచ్చినప్పటికీ రాజకీయంగా దానిని నిల బెట్టుకోవడంలో.. మల్లయ్య యాదవ్ సక్సెస్ కాలేకపోయారనే విమర్శలున్నాయి. పార్టీలో నెలకొన్న వర్గపోరు.. సిట్టింగ్ ఎమ్మెల్యేను బాగా ఇబ్బంది పెడుతోంది. స్థానికంగా గట్టి పట్టు ఉన్నప్పటికీ.. ఉత్తమ్ దంపతుల విక్టరీ కొడతారా? లేదా? అన్నది ఆసక్తిగా మారింది. ఏదేమైనా.. రానున్న ఎన్నికల్లో కోదాడ పోరు రసవత్తరంగా మారే అవకాశాలున్నాయి. బీఆర్ఎస్‌లోని వర్గ పోరే తమకు కలిసొస్తుందనే భావనలో కాంగ్రెస్ ఉంది. ఈ పరిస్థితుల్లో.. కోదాడ నియోజకర్గంలో ఎలాంటి సీన్ కనిపించబోతుందన్నది ఆసక్తిగా మారింది.

# నెల్లూరు రూరల్ లో కోటంరెడ్డికి చెక్ సాధ్యమేనా...

**నెల్లూరు :**

సాధారణంగా ప్రతి జిల్లాలో ఒకటో.. రెండో.. హాట్ సీట్లు ఉంటాయ్. అలాంటి వాటిలో.. కొన్ని అసెంబ్లీ సెగ్మెంట్లు మాత్రమే.. స్టేట్ మొత్తం హాట్ టాపిక్ గా మారుతుంటాయ్. అలాంటిదే.. నెల్లూరు రూరల్ కూడా. ఇక్కడ రాజకీయం ఎలా మారిందో.. ఇప్పుడెలా సాగుతుందో.. ఏపీ మొత్తం గమనిస్తూనే ఉంది. మరి.. వైసీపీ కి దూరంగా ఉన్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఇలాఖాలో.. రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీ తడాఖా చూపుతుందా? కోటంరెడ్డికి.. తెలుగుదేశం నేతలు సహకరిస్తారా? వైసీపీ నుంచి టికెట్ రేసులో ఉన్న లీడర్ ఎవరు? ఓవరాల్‌గా.. నెల్లూరు రూరల్‌లో ఈసారి కనిపించబోయే సీనేంటి?ఆంధ్రప్రదేశ్ మొత్తం ఒకరకమైన రాజకీయం కనిపిస్తే.. నెల్లూరు జిల్లా పాలిటిక్స్ మరో రకంగా ఉంటాయ్. ఇక్కడ.. ఏ ఎన్నికలు జరిగినా ఆసక్తికరంగానే ఉంటాయ్. ఒకప్పుడు.. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నెల్లూరు.. ఇప్పుడు వైసీపీకి అడ్డాగా మారిపోయింది. గత ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలను వైసీపీ క్లీన్ స్వీప్ చేసేసింది. అయితే.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం నెల్లూరు రూరల్‌లో.. నెక్ టు నెక్ ఫైట్ తప్పేలా లేదు. మాస్ లీడర్, సిట్టింగ్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తో పాటు ఆర్థికంగా బలమైన నాయకులకు మధ్య పోటీ ఖాయంగా కనిపిస్తోంది. వైసీపీకి దూరంగా ఉన్న కోటంరెడ్డికి.. నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి మధ్యే ఆసక్తికర పోరు జరగబోతోందనే టాక్ మొదలైపోయింది. కొంతకాలంగా.. ఎమ్మెల్యే కోటంరెడ్డి.. వైసీపీ సర్కారును ఇరకాటంలో పెట్టేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. మరోవైపు.. వివాదాస్పద రాజకీయాలకు దూరంగా ఉండే ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి.. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని.. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దాంతో.. నెల్లూరు



రూరల్‌లో ఈసారి పోటీ ఓ రేంజ్‌లో ఉండటం ఖాయమనే చర్చ జరుగుతోంది.2009లో ఏర్పడిన నెల్లూరు రూరల్ నియోజకవర్గం.. రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంది. ఈ సెగ్మెంట్ పరిధిలో.. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 26 డివిజన్లు, 18 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మొత్తం.. 2 లక్షల 54 వేల మందికిపైనే ఓటర్లు ఉన్నారు. ఇప్పటివరకు మూడు సార్లు ఎన్నికలు జరిగాయి. 2009 ఎన్నికల్లో.. దివంగత నేత ఆనం వివేకానందరెడ్డి.. కాంగ్రెస్ తరఫున పోటీ చేసి గెలిచారు. ఇక.. గత రెండు ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీ చేసి.. వరుసగా గెలుస్తూ వస్తున్నారు. మరోసారి బరిలో దిగి.. హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్నారు. అయితే.. వైసీపీ తరఫున గెలిచిన సిట్టింగ్ ఎమ్మెల్యే కోటంరెడ్డి.. ఇప్పుడు ఆ పార్టీకి దూరంగా ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో.. ఆయన తెలుగుదేశం నుంచి పోటీ చేయడం ఖాయమంటున్నారు. అందువల్ల.. నిత్యం ఏదో ఒక కార్యక్రమంతో జనంలోనే ఉంటున్నారు. ఆయనకు.. సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూడా అండగా ఉండటం.. మరింత కలిసొచ్చే విషయంగా చెబుతున్నారు. మాస్ లీడర్ ఇమేజ్ సంపాదించుకున్న కోటంరెడ్డి.. ఏ పార్టీ తరఫున బరిలో దిగినా.. గెలవడం పక్కా అనేంత స్థాయికి వెళ్లిపోయారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలతో.. అనుమానం ఉన్న చోట తాను ఉండలేనని.. వైసీపీ దూరంగా జరిగారు కోటంరెడ్డి. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని.. వైసీపీ కూడా ఆయన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అప్పటి నుంచి ఆయన.. నియోజకవర్గ సమస్యలపై అధికార పార్టీని నిలదీస్తూ వస్తున్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ.. అధికార వైసీపీకి తలనొప్పిగా మారారు.ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.. త్వరలోనే తెలుగుదేశంలో చేరతారనే ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నుంచి.. టీడీపీ అభ్యర్థిగానే పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయ్. ఇప్పటికే ఆయన చంద్రబాబుని, లోకేశ్‌ని కలిసినట్లుగా జోరుగా ప్రచారం జరుగుతోంది. అంతేకాదు.. ఈ మధ్యకాలంలో చంద్రబాబు, టీడీపీకి అనుకూలంగా కోటంరెడ్డి మాట్లాడిన సందర్భాలూ ఉన్నాయ్. అయితే.. కొన్ని నెలల ముందు వరకు.. తెలుగుదేశం పార్టీలోకి శ్రీధర్ రెడ్డి వద్దని వ్యతిరేకించిన పసుపు పార్టీ నేతలంతా.. ఇప్పుడు సైలెంట్ అయిపోయారు. వీళ్లంతా.. గతంలో ఎమ్మెల్యే కోటంరెడ్డిపై అనేక అవినీతి ఆరోపణలు చేసిన వాళ్లే. అయితే.. కోటంరెడ్డి టీడీపీలో చేరి ఎన్నికల్లో పోటీ చేస్తే.. లోకల్ టీడీపీ నాయకులు సహకరిస్తారా? లేదా? అన్నదే.. ఇప్పుడు బిగ్ క్వశ్చన్.నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడిగా ఉన్న అబ్దుల్ అజీజ్ కూడా రూరల్ నుంచి టికెట్ ఆశిస్తున్నారు. గత ఎన్నికల్లో ఆయన తెలుగుదేశం తరఫున పోటీ చేసి ఓటమిపాలయ్యారు. నాలుగేళుగా.. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ.. అనేకసార్లు ఎమ్మెల్యే కోటంరెడ్డిపై అవినీతి ఆరోపణలు చేశారు. పరోక్షంగా కోటంరెడ్డి రాకను వ్యతిరేకిస్తున్నారు. పార్టీ ఆదేశిస్తే పోటీ చేసేందుకు తాను సిద్ధమని.. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా.. రూరల్ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని చెబుతున్నారు అబ్దుల్ అజీజ్.వైసీపీ విషయానికొస్తే.. ఎమ్మెల్యే కోటంరెడ్డి సస్పెన్షన్ తర్వాత రూరల్ సెగ్మెంట్ ఇంచార్జ్‌గా నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని నియమించారు. రాబోయే ఎన్నికల్లో.. వైసీపీ నుంచి ఆయనే పోటీ చేస్తారని.. పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. అయితే.. ఆదాలకు ఇష్టం లేకపోయినా.. ఇంచార్జ్‌గా కొనసాగుతున్నారనే ప్రచారం సాగుతోంది. అందువల్ల.. ఆదాల ఇక్కడి నుంచే పోటీ చేస్తారా? లేదా? అనే దానిపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయ్. ఎందుకంటే.. ప్రభాకర్ రెడ్డి కూడా తెలుగుదేశంలోకే వెళతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. పైగా.. గత ఎన్నికల సమయంలో.. ఆదాల టీడీపీ అభ్యర్థిగా టికెట్ తెచ్చుకొని.. ప్రచారం చేస్తూ.. సడన్‌గా పసుపు జెండాని పక్కనబెట్టి.. వైసీపీలో చేరారు. ఇప్పుడు కూడా అదే సీన్ రిపీటవుతుందేమోనన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.ఈ అనుమానాలను, విమర్శలను కొట్టిపారేస్తూ.. గడప గడపకు ప్రభుత్వం ప్రోగ్రాంలో.. తన పని తాను చేసుకుంటూ వెళ్లిపోతారున్నారు ఆదాల ప్రభాకర్ రెడ్డి. వైసీపీ పాలన, సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో.. రూరల్ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని.. గెలిచి.. ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని చెబుతున్నారు. అలాగే.. ఎమ్మెల్యే కోటంరెడ్డిపై అవినీతి ఆరోపణలు కూడా చేస్తున్నారు. మరోవైపు.. ఆదాల ప్రభాకర్ రెడ్డికి నెల్లూరు రూరల్ నియోజకవర్గం కన్నా.. కావలి నుంచి పోటీ చేయాలనే ఆసక్తిగా ఎక్కువగా ఉందనే ప్రచారం కూడా సాగుతోంది.ఇక.. జిల్లా యూత్ ప్రెసిడెంట్ మాలెం సుధీర్ కుమార్ రెడ్డి పేరు కూడా వైసీపీ అధిష్టానం పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. సౌమ్యుడు, వివాదరహితుడిగా ఆయనకు పేరుంది. సీఎం జగన్ పార్టీ పెట్టక ముందు నుంచే.. ఆయన వెంట ఉన్నారు సుధీర్. ఓదార్పు యాత్రలోనూ.. జగన్ వెంటే ఉన్నారు. ఆయన బలమంతా.. నెల్లూరులో వేల మందితో కూడిన ఏసీ సుబ్బారెడ్డి కూరగాయ మార్కెటే. అంతేకాదు.. కార్మికులు, రైతులతోనూ మంచి సంబంధాలున్నాయ్.అటు.. ఆనం విజయ్ కుమార్ రెడ్డి కూడా వైసీపీ నుంచి టికెట్ ఆశిస్తున్నారు. రూరల్ నియోజకవర్గంలో.. ఆనం ఫ్యామిలీకి కూడా మంచి పట్టుంది. విజయ్ కుమార్ రెడ్డిపై సీఎం జగన్‌కు కూడా మంచి అభిప్రాయమే ఉంది. గతంలో.. ఆయనకు డీసీసీబీ ఛైర్మన్ పదవి ఇచ్చారు. ఆయన సతీమణి అరుణ జడ్పీ ఛైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. ముందు నుంచీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, ఆనం విజయ్ కుమార్ రెడ్డి మధ్య విభేదాలున్నాయి. వైసీపీ తరఫున ఆశావహులు ఎక్కువే ఉన్నా.. శ్రీధర్ రెడ్డి, ఆదాల మధ్య మాత్రమే పోటీ ఓ రేంజ్‌లో ఉండబోతుందనే చర్చ ఎక్కువగా సాగుతోంది. ఇలాంటి రాజకీయ పరిస్థితుల మధ్య.. రాబోయే ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గంలో ఎలాంటి పొలిటికల్ సీన్ కనిపించబోతుందన్నది.. ఆసక్తిగా మారింది.

# ఈ సారైనా కమల్ ఆశలు ఫలించేనా...!

**చెన్నై:**



అపజయాలతో ఢీలాపడిన ఉళగనాయగన్ కమల్ హాసన్ ఇప్పుడు తాజా చిత్రం విక్రమ్ 2 ఘన విజయంతో క్లౌడ్ నైన్‌లో ఉన్నారు. ఫ్లాపులతో ఆర్థికంగా కుదేలైన కమల్‌ను ఒడ్డున పడేసింది విక్రమ్ 2. హీరోగా కమల్ హాసన్‌కు దేశవ్యాప్తంగా ముఖ్యంగా తమిళనాడులో పెద్ద ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. సిల్వర్ స్క్రీన్‌పై కమల్ నటనకును ప్రతీ ఒక్కరూ ఫిదా అవ్వాల్సిందే.విక్రమ్ టూ సక్సెస్ తర్వాత విక్రమ్ త్రీ కూడా సిద్ధమవుతోంది. అది కాకుండా ధనుష్‌తో ఒక చిత్రాన్ని కూడా కమల్ ప్లాన్ చేస్తున్నారు. శంకర్ దర్శకత్వంలో ఇండియన్ టూతో పాటు రజినీకాంత్‌తో మణిరత్నం రూపొందిస్తున్న దళపతి సీక్వెల్ కూడా పైప్‌లైన్‌లో ఉంది. సినిమాల పరంగా చూస్తే ప్రస్తుతానికి కమల్ వెరీ వెరీ బిజీ స్టార్ అనే చెప్పాలి. ఈ సినిమాలపై కమలే కాదు అభిమానులూ ఎన్నో హోప్స్ పెట్టుకున్నారు.వాస్తవానికి 2018లో వచ్చిన విశ్వరూపం 2 చిత్రం ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. దాన్నుంచి కమల్ తేరుకోకముందే 2021లో జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడు ఓటర్లు ఆయనను, ఆయన పార్టీని పూర్తిగా తిరస్కరించారు. ఆ తర్వాత ఆయన అందుకున్న విజయం విక్రమ్ టూ. ఆ సినిమా సాధించిన విజయం కమల్‌లోనే కాదు, ఆయన అభిమానుల్లో కొత్త ఆశలు చిగురింపజేస్తోంది. 2024 పార్లమెంట్ ఎలక్షన్లలో కమల్ పార్టీ మక్కల్ నీతి మయ్యానికి పట్టం కట్టాలని వారు కోరుకుంటున్నారు. విక్రమ్ చిత్రం ఒక్క తమిళనాడులో 200 కోట్లు వసూలు చేసింది. బాహుబలి 2 కలెక్షన్లను విక్రమ్ అధిగమించింది. అంతర్జాతీయంగా ఆ సినిమా 450 కోట్లు రాబట్టింది.మరి ఈ సక్సెస్ స్టోరీ, రాబోయే సినిమాలు పొలిటికల్‌గా కమల్ హాసన్‌ను విజయతీరాలకు చేర్చుతాయా? విక్రమ్ టూపై కలెక్షన్ల వర్షం కురిపించినట్టు తమిళ ఓటర్లు కమల్ పార్టీని ఆదరిస్తారా? తమిళనాట ఈ విషయాలపై చర్చ జరుగుతోంది. తమిళనాడు రాజకీయ చరిత్ర గురించి తెలిసిన వాళ్లు మాత్రం బాక్సాఫీస్ విజయాలు పొలిటికల్ సక్సెస్‌కు దారి తీసే పరిణామాలు ప్రస్తుతం లేవని విశ్లేషిస్తున్నారు. అయితే పాపులారిటీ పరంగా సినీ నేపథ్యం కొంత ఎడ్జ్ ఇస్తుందని అంటున్నారు. సినీరంగానికి చెందిన కరుణానిధి, జయలలిత, ఎంజీ రామచంద్రన్ వంటి వారు రాజకీయాల్లోకి ప్రవేశించి ఘనవిజయాన్ని అందుకున్నారు. అనేకసార్లు సీఎం పదవి చేపట్టి తమిళనాడును పరిపాలించారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదనే మాటలు గట్టిగా వినిపిస్తున్నాయి. సిల్వర్ స్క్రీన్‌పై ఎంతో పేరున్న చిరంజీవి, పవన్ కల్యాణ్ వంటి వారికి ఎదురైన చేదు అనుభవాలను ప్రస్తావిస్తున్నారు.కమల్ సూపర్ స్టార్ అయితే కావచ్చు. కానీ తమిళనాడుకు సంబంధించి ఆయన తన విజన్ వెల్లడించకపోతే ప్రజలను ఆకట్టుకోవడం కష్టమనే మాటలు వినిపిస్తున్నాయి. ఎంతో ఆశతో తమిళనాడులో కమల్ హాసన్ 2018లో మక్కల్ నీతి మయ్యం పేరుతో పార్టీని స్థాపించారు. కాని రాజకీయంగా తమిళనాడులో అది ఏ మాత్రం ప్రభావం చూపలేదు. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కమల్ పార్టీకి వచ్చిన ఓట్లు 3.6 శాతం మాత్రమే. 201లో జరిగిన తమిళనాడు ఎన్నికల్లో 2.6 శాతం, పుదుచ్చేరి ఎన్నికల్లో 1.89 శాతం ఓట్లు మాత్రమే సాధించింది. ఈ అపజయాలు కమల్ హాసన్‌ను బాగా కుంగదీశాయనే చెప్పాలి.రాజకీయ నాయకుడిగా కమల్ హాసన్ కొంత గందరగోళంలో ఉన్నారన్నది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ద్రావిడ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండకపోతే తమిళనాడులో రాజకీయంగా నిలదొక్కుకోవడం కష్టమని తేల్చిచెప్తున్నారు. అదే సమయంలో సినిమాలు, రాజకీయాల మధ్య బ్యాలెన్స్ చేసుకోవడం అంత తేలికైన విషయం కాదని కూడా హెచ్చరిస్తున్నారు. పాలిటిక్స్‌ను పార్ట్ టైమ్ హాబీగా తీసుకుంటే తమిళ ఓటర్లు ఆదరించారని అంటున్నారు. ఒక వైపు సినిమాలు చేస్తూ సీరియస్ పొలిటిషియన్ అని చెప్తే నమ్మేందుకు ప్రస్తుత ఓటర్లు సిద్ధంగా లేరని విశ్లేషిస్తున్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయంగా కమల్ హాసన్ ముందున్నవి రెండే ఆప్షన్లని తమిళ రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ఒకటి పార్టీకి ప్యాకప్ చెప్పడం, రెండు పొత్తు కుదుర్చుకొని పార్లమెంట్ సభ్యుడిగా అడుగుపెట్టడం. అయితే పొత్తు కుదుర్చుకుంటే అది మక్కల్ నీతి మయ్యం పార్టీకి ముగింపే అవుతుందన్నదే మాటలు వినిపిస్తున్నాయి. తమిళనాట ప్రస్తుతమున్న ద్రవిడ పార్టీలు డీఎంకే, అన్నాడీఎంకేకు ప్రత్యామ్నాయమని చెప్పిన కమల్ ఇప్పుడు వాటితో పొత్తు పెట్టుకుంటే జనం ఆయనను నమ్మకపోవచ్చు.తాజా పరిణామాలు చూస్తుంటే పొత్తుకు సిద్ధమనే సంకేతాలు కమల్ నుంచి కనిపిస్తున్నాయి. ఈ మధ్య జరిగిన ఈరోడ్ ఉపఎన్నికలో ఆయన డీఎంకే కాంగ్రెస్ అభ్యర్థి ఇలంగోవన్‌కు మద్దతు ప్రకటించారు. అంతే కాదు విక్రమ్ సినిమా విజయోత్సవాల్లో డీఎంకే అధినేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్‌తో కలిసి వేదికను పంచుకున్నారు. అన్నట్టు తమిళనాడులో విక్రమ్ సినిమా హక్కులను ఉదయనిధి స్టాలిన్ కొనుగోలు చేశారు. మరి ఈ పరిణామాలు కమల్‌కు ఏ మేరకు కలిసొస్తాయో చూడాలి. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన పార్టీ పోటీ చేస్తే తమిళనాడు ఓటర్లు ఎలా రిసీవ్ చేసుకుంటారో.

# ఐపీఎస్ కూతురు..ఐఏఎస్

**నల్గొండ, :**




యూపీఎస్సీ- 2022 ఫలితాల్లో తెలుగు అభ్యర్థులు సత్తా చాటారు. అందులో నారాయణపేట జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు కూతురు ఉమా హారతి మూడో ర్యాంకు సాధించటం విశేషం. 2022 సంవత్సరానికి గానూ మొత్తం 933 మంది ఎంపిక కాగా.. అందులో మొదటి నాలుగు ర్యాంకులు అమ్మాయిలే కైవసం చేసుకున్నారు. యూపీకి చెందిన ఇషితా కిశోర్.. ఫస్ట్ ర్యాంకు సాధించగా.. బీహార్‌కు చెందిన గరిమ లోహియా రెండో ర్యాంకు, తెలంగాణకు చెందిన ఉమా హారతి నూకల మూడో ర్యాంకు, యూపీకి చెందిన స్మృతి మిశ్రా నాలుగో ర్యాంకులు సాధించారు. అయితే.. సూర్యాపేట జిల్లా హుజుర్‌నగర్ సీతారాంనగర్ కాలనీకి చెందిన ఉమాహారతికి.. ఈ విజయం ఆమెకు అంత ఈజీగా రాలేదు. ఇంట్లో ఐపీఎస్ నాన్న ఉన్నాడు.. ఇంకేంటీ.. సులువుగానే క్రాక్ చేసింది అనుకుంటే పొరపాటే. ఆమె కూడా చాలా కష్టపడి ఈ ర్యాంకును సాధించినట్టు చెప్పొకొచ్చారు. ఐఐటీ హైదరాబాద్‌లో సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన ఉమా హారతి.. చిన్నప్పటి నుంచి తాను పెట్టుకున్న ఐఏఎస్ లక్ష్యాన్ని ఛేదించేందుకు.. ఎలాంటి జాబ్‌కు వెళ్లకుండా.. పూర్తి సమయాన్ని ప్రిపరేషన్‌కే కేటాయించారు.ఇంజినీరింగ్ పూర్తయిన తర్వాత.. మొదటి సంవత్సరం నుంచే యూపీఎస్సీ పరీక్షలను రాయటం మొదలు పెట్టారు ఉమా హారతి. ఇలా ప్రిపరేషన్‌కు సిద్ధమైనప్పుడే.. వచ్చే వరకు పోరాడాలని నిశ్చయించుకునే దిగారు. ఇలా ఏకంగా ఐదు సార్లు అటెంప్ట్ చేశారు. నాలుగు సార్లు ఫెయిల్ అవుతూ వచ్చి ఐదో సారికి ఆల్ ఇండియా థర్డ్ ర్యాంక్ కొట్టేశారు. అయితే.. ఈ క్రమంలో.. ఎలాంటి కుంగుబాటుకు లోనవకుండా.. పడిన ప్రతీసారి మరింత గట్టిగా పైకి లేచి ఇప్పుడు అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. అయితే.. దానికి కారణం తన ఫ్యామిలీ, ఫ్రెండ్స్ ఇచ్చిన సపోర్టేనని చెప్పుకొచ్చారు. కంటెంట్, నాలెడ్జ్ కోసం ఎన్నో బుక్స్, మెటీరియల్స్, కోచింగ్ సెంటర్స్ ఉన్నాయని.. కానీ ఎమోషనల్ సపోర్ట్ మాత్రం కేవలం ఫ్యామిలీ నుంచే దొరకుతుందన్నారు. తన ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తనకు సపోర్ట్ చేయటం వల్లే తాను ఈరోజు ఈ ర్యాంకు సాధించగలిగానని చెప్పుకొచ్చారు.తాను ప్రిపేర్ అయ్యే ఈ ఐదేళ్లల్లో.. ఇంకెన్ని రోజులు దువుతావని ఒక్కసారి కూడా తన ఫ్యామిలీ అడగలేదని ఉమా హారతి పేర్కొన్నారు. అలా తాను ఫీలైన ప్రతీ సారి తన ఫ్యామిలీనే ధైర్యం చెప్పి.. ఎమోషన్ సపోర్ట్ ఇచ్చారని తెలిపారు. తన మీద తన కంటే.. తన కుటుంబానికే తన మీద నమ్మకమెక్కువగా ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలో తాను చాలా ఫెయిల్యూర్స్ చూశానని చెప్పుకొచ్చారు. సివిల్స్ క్రాక్ చేసిన తన ఫ్రెండ్స్ ఇన్‌పుట్స్ తీసుకుని.. ప్రిపేరయ్యానని తెలిపారు. రోజుకు ఎనిమిది నుంచి 10 గంటలు ఒ స్ట్రాటజీతో చదివినట్టు పేర్కొన్నారు. అయితే.. తాను పడిన కష్టానికి ర్యాంకు లిస్ట్‌లో తన పేరు ఉంటే చాలని అనుకున్నానని.. కానీ.. ఇలా మూడో ర్యాంకు వస్తుందని అనుకోలేదని చెప్పుకొచ్చారు.ఉమా హారతి తండ్రి నూకల వెంకటేశ్వర్లు ప్రస్తుతం నారాయణపేట ఎస్పీగా పనిచేస్తున్నారు. ఉమా హారతి 3 నుంచి 10 వ తరగతి వరకు హైదరాబాద్‌లోని భారతీయ విద్యా భవన్‌లో చదువుకోగా.. హైదరాబాద్ ఐఐటీలో సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. అనంతరం సివిల్స్ కోసం డిల్లీలో కోచింగ్ తీసుకున్నారు. అయితే.. ఐఆర్ఎస్‌లో ర్యాంకు రాగా అది వదులుకొని మరోమారు శిక్షణ తీసుకొని మూడో ర్యాంకు సాధించారు. కాగా.. ఉమాహారతే కాదు.. ఆమె తమ్ముడు సాయి వికాస్ కూడాఐఈఎస్ (ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్) లో అల్ ఇండియా 9 వ ర్యాంకు సాధించి ముంబయిలో ఈ నెల 22న ఉద్యోగంలో చేరారు. దీంతో ఆ కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.అయితే.. తాను విద్యారంగం, మహిళా సాధికరత అంశాలపై సేవ చేయాలనుకుంటున్నట్టు ఉమా హారతి తెలిపారు. ఈ దఫా ఎంపిక కానీ అభ్యర్థులు.. ఏ మాత్రం కుంగిపోకుండా స్ట్రాటజీతో చదవాలని సూచించారు. వాళ్లకు పేరెంట్స్, ఫ్రెండ్స్ ఎమోషనల్ సపోర్ట్ ఇవ్వాలని.. అప్పుడే వాళ్లు సాధించగల్గుతారంటూ ఆల్ ఇండియా థర్డ్ ర్యాంకర్ ఉమా హారతి సూచించారు

# రెండు లక్షల మంది ఉద్యోగాలు ఔట్

**బెంగళూరు :**

ప్రపంచవ్యాప్తంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ.. ఐటీ రంగంలో సంక్షోభం తీవ్ర స్థాయికి చేరింది. ఆయా కంపెనీలు ఉద్యోగుల తొలగింపు ఆల్ టైం హైకి చేరింది. 2023, జనవరి ఒకటో తేదీ నుంచి మే 18వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా 696 కంపెనీలు.. రెండు లక్షల మంది ఉద్యోగులను ఇంటికి పంపించాయి. ఐటీ రంగం పుట్టినప్పటి నుంచి ఐదు నెలల్లో ఈ స్థాయిలో ఉద్యోగుల తొలగింపు అనేది జరగలేదని.. ఇది ఆల్ టైం హై అంటున్నారు నిపుణులు. ఐదు నెలల్లోనే ఈ స్థాయిలో ఊస్టింగ్స్ ఉంటే.. మిగిలిన ఏడు నెలల్లో ఇంకెన్ని లక్షల మంది ఉద్యోగం కోల్పోనున్నారు అనేది ఉద్యోగులను భయాందోళనలకు గురి చేస్తుంది. 2022 సంవత్సరం మొత్తం.. 12 నెలల్లో వెయ్యి 56 కంపెనీలు.. లక్షా 64 వేల మందిని ఐటీ ఉద్యోగులను తొలగించాయి. ఇది 12 నెలల రికార్డ్ అనుకుంటే.. అంతకు మించి.. ఏకంగా 2 లక్షల మంది ఉద్యోగులను.. కేవలం ఐదు నెల్లో.. 696 కంపెనీలు తీసివేయటం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. 2023లో ఉద్యోగులను ఇంటికి పంపించటంలో.. అమెజాన్, ట్విట్టర్, ఫేస్ బుక్, మైక్రోసాఫ్ట్,గూగుల్, అసెంచర్స్ వంటి బడా కంపెనీలు ఉండటం విశేషం. వీటితోపాటు డూంజో, షేర్ చాట్, రెబల్ ఫుడ్స్, భారత్ అగ్రీ, ఓలా వంటి కంపెనీలు సైతం తమ ఎంప్లాయిస్ సంఖ్యను భారీగా తగ్గించుకున్నాయి. యాపిల్ కంపెనీ ఒక్కటే ఇప్పటి వరకు ఉద్యోగులను తొలగించలేదని.. అయితే ఉద్యోగులకు ఇచ్చే బెనిఫిట్స్ తగ్గించినట్లు చెబుతున్నారు నిపుణులు.

2023 సంవత్సరం ఐటీ ఉద్యోగులకు గడ్డుకాలంగా చెబుతున్నారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి ఉద్యోగుల తొలగింపు సంఖ్య ఐదు లక్షల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఇది ఐటీ రంగంలోనే ఆల్ టైం రికార్డ్ అని భావిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఒక కారణం అయితే.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, చాట్ జీపీటీ ప్రభావం మరో కారణంగా అంచనా వేస్తున్నారు. ఐటీ కంపెనీల ఆదాయం తగ్గిపోవటంతోపాటు.. నగదు నిల్వలను పెంచుకునే ఆలోచన చేయటం వలనే ఈ తొలగింపులు అని స్పష్టం చేస్తున్నాయి ఆయా కంపెనీలు. చాలా ఐటీ కంపెనీలు లాభసాటి లేని ప్రాజెక్టులను మూసివేస్తున్నాయి. ఈ క్రమంలోనే వందల మంది ఒక్కసారిగా రోడ్డున పడుతున్నారు.ప్రపంచవ్యాప్తంగా పరిస్థితి ఇలా ఉంటే.. ఇండియాపైనా ఈ ప్రభావం భారీగా ఉంది. ఇప్పటి వరకు ఇండియాలోని స్టార్టప్ కంపెనీలు 27 వేల మందిని తొలగించినట్లు అంచనా. పెద్ద కంపెనీల నుంచి 5 వేల మంది వరకు ఉద్యోగాలు కోల్పోయినట్లు చెబుతున్నారు నిపుణులు. మిగతా దేశాలతో పోల్చితే ఇండియా కొంచెం బెటర్ గా ఉన్నా.. రాబోయే రోజుల్లో తీవ్రత ఎంత అనేది స్పష్టంగా తెలుస్తుందంటున్నారు ఐటీ ఉద్యోగులు, నిపుణులు.

# విద్యుత్ కోతలపై టీడీపీ ధర్నా

**శ్రీకాకుళం**



శ్రీకాకుళం నగర్ కార్పొరేషన్ పరిధిలో గల స్థానిక కరెంట్ ఆఫీస్ దగ్గర విద్యుత్ చార్జీల భారీ పెంపును, హద్దులేని కరెంట్ కోతలను నిరసిస్తూ టీడీపీ నేతలు ధర్నాకు దిగారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మి దేవి పాల్గొన్నారు.

లక్ష్మీ దేవి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ విద్యుత్తు చార్జీలు బదుడే - బాదుడు అని కమిషన్ల కోసం కృత్రిక కొరత సృష్టిస్తూ బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు వేలకోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారని సెకీ ఒప్పందం ద్వారా 20వేల కోట్లు భారం విద్యుత్ వినియోగదారులపై వేస్తున్నారని ఆరోపించారు. గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 10వేల మెగావాట్ల అదనపు విద్యుత్ సామర్థ్యం పెంచారని విద్యుత్ ఇతర రాష్ట్రాలకు అమ్మే స్థాయికి ఎదిగారని,నాడు కరెంటు కోతలు లేవు. ధరలు పెంచలేదని అన్నారు. ని వైసీపీ ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో ఒక్క యూనిట్ అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెంచింది లేదు. కరెంటు కోతలు బాగా పెరిగాయని పరిశ్రమాలకు పవర్ హాలిడేస్ ప్రకటించారని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో నగర్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ మరియు డివిజన్ ఇంచార్జ్ లు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# లైఫ్ టైం ఏరియర్స్ పై వివరణ

**జగిత్యాల :**

లైఫ్ టైం ఏరియర్స్ పై వివరణలు పెన్షనర్స్ కుటుంబాలు కోరుతున్నందున తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వారి సమాచారం కోసం తెలిపారు.సర్వీస్ పెన్షనర్ మరణిస్తే వారికి ట్రెజరీ వారు ఎల్.టి.ఏ.ఆర్డర్ ఇస్తారు. సర్వీస్ పెన్షనరు మరియు ఫ్యామిలీ పెన్షనర్ మరణించినప్పుడు,వారి డిపెండెన్స్ లేదా వారసులకు ,ఈ పెన్షనర్ కు రావలసిన డిఏ ఎరియర్స్ మరియు పి ఆర్ సి లేదా అన్ని ఏరియర్స్ వారికి చెల్లించడానికి , అంటే ,లైఫ్ టైం ఎరియర్స్ మీకు చెల్లించబడతాయని తెలియజేస్తారు.ఎల్ టీ ఏ కి సంబంధించిన వివరణ ఇది. 1.మెమో నెంబర్.. 743/147/పి.ఎస్.సి/2009 రాష్ట్ర ప్రభుత్వం ఎరియర్స్ సంబంధించి ఒక మెమో విడుదల చేసింది.దీని సారాంశం సర్వీస్ పెన్షనర్ జీవించి ఉండగా అతనికి రావలసిన, అన్ని ఎరియర్లు వారు కాలం చేసిన తర్వాత, వారి స్పవుస్(భార్య) లేదా డిపెండెన్స్(వారసులు) కు చెల్లించాలని మెమో విడుదల చేయడమైనది. 2.సర్క్యులర్ మెమో.నెంబర్. హెచ్ 6/488/2017.ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వారు ఒక మెమో విడుదల చేశారు. రాష్ట్ర ట్రెజరీ వారు సంబంధిత ట్రెజరీస్ కి తెలియజేసినది, ఈ సర్వీస్ పెన్షనర్ యొక్క డిపెండెన్స్ కు అన్ని ఎరియర్లు చెల్లించేదాకా, వారి పీపీ ఓని, క్లోజ్ చేయవద్దని ఆదేశిస్తారు.అదే ఎల్.టి.ఏ .ఏరియర్స్ చెల్లించడమని హరి ఆశోక్ కుమార్ వివరించారు.

# అవినాశ్ వేలి ముద్రలు' అంటూ బీటెక్ రవి షాకింగ్ వ్యాఖ్యలు

**అమరావతి :**



టీడీపీ నేత బీటెక్ రవి నోరు విప్పితే చాలు.. ఇలా కూడా ఉంటుందా? అన్న విస్మయానికి గురి చేసేలా ఆయన తీరు ఉంటుంది. ఆయన చెప్పే మాటల్లో నిజం ఎంత? అన్నది పక్కన పెడితే.. ఆయన మాటలు మాత్రం హాట్ టాపిక్స్ గా మారుతూ ఉంటాయి. గడిచిన కొద్ది రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ అలజడిగా మారిన వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి ఎపిసోడ్ వేళ.. మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి సీన్లోకి వచ్చారు.తనకు అలవాటైన రీతిలో షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. ఎంపీ అవినాశ్ రెడ్డి అక్రమ సంపాదన రూ.2వేల నోట్లతో భద్రపరిచ్చి నట్లుగా తనకు సమాచారం ఉందన్నారు. అవినాశ్ వేలిముద్రలతో లాకర్లలోని రూ.2వేల నోట్లు తెరిచి బ్యాంకుల్లో మార్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. అవినాశ్ ను అరెస్టు చేస్తే.. ఆ డబ్బు మార్చుకోలేమన్న భయంతోనే సీఎం నాటకాలు ఆడిస్తున్నారన్నారు."ఈ నెల 25 వరకు అరెస్టు కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆ రోజున కొత్తగా బాధ్యతలు స్వీకరించే సీబీఐ డైరెక్టర్ తమకు అనుకూలంగా వ్యవహరిస్తారని పులివెందుల లోని వైసీపీ నేతలు చెప్పుకుంటున్నారు. గతంలో సీబీఐ విచారణలో అవినాశ్ తాడేపల్లికి సంబంధించిన పేర్లు బయటపెట్టారు. ఇప్పుడు ఆయన్ను అరెస్టు చేస్తే ఇబ్బందులు తలెత్తుతాయి. అందుకే ముఖ్యమంత్రి భయపడుతున్నారు' అంటూ బీటెక్ రవి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. మరి.. ఈ వ్యాఖ్యలకు వైసీపీ నేతలు ఏ రీతిలో రియాక్టు అవుతారో చూడాలి.

# శ్రావణ్ కుమార్ అరెస్టు

**విజయవాడ :**

తుళ్లూరు లో 48 గంటల దీక్షకు జడ శ్రావణ్ కుమార్ పిలుపు ఇచ్చారు. అయితే దీక్షకు వచ్చిన శ్రావణ్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అమరావతిలో టెన్షన్ వాతావరణం కొనసాగుతోంది. శ్రావణ్ నివాసం, కార్యాలయాన్ని పోలీసులు చుట్టుముట్టారు. అక్కడకు ఎవరినీ అనుమతించడం లేదు. రోడ్డుపైకి వచ్చినవాళ్లను పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్నారు. అలాగే జై భీం భారతి పార్టీకి సంబంధించిన నాయకులు, కార్యకర్తలను అంబేద్కర్ విగ్రహం వద్ద అరెస్టు చేశారు. కాగా శ్రావణ్ కుమార్ దీక్షకు మద్దతుగా రాజధాని రైతులు వచ్చారు.ఈ రోజు శిబిరం నిర్వహించ వద్దంటూ రైతులకు పోలీసులు ఆదేశించారు. తుళ్లూరు మెయిన్ బజారులో ఎవ్వరూ ఉండొద్దని.. వెళ్లిపోవాలని చెప్పారు. దీంతో ఊళ్ళో ఎవరూ తిరగొద్దు అంటూ ముందుగా మైఖ్‌లో చెప్పాలని.. అప్పుడు ఎవ్వరూ ఉండరని రైతులు పోలీసులతో ఉన్నారు. రోడ్‌పైన, ఇంటి ముందు కూర్చున్న గ్రామస్తులను లోపలకు వెళ్లిపోవాలని పోలీసులు కోరుతున్నారు. గ్రామస్తులు మాత్రం ససేమిరా అంటున్నారు.పోలీసుల ఆదేశాలపై మహిళా రైతులు మండిపడుతున్నారు. ఈ సందర్భంగా వాళ్లు ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ తుళ్లూరులో 144 సెక్షన్ పెడుతున్నారని.. తాము ఏం చేశామని 144 సెక్షన్ పెడుతున్నారని ప్రశ్నించారు. తాము రాజధాని కోసం భూములు ఇచ్చిన పాపానికి.. అమరావతిలో పాకిస్తాన్ బోర్డర్ కంటే అన్యాయంగా ఉందని, రాజధాని ప్రాంతంలో అంతా అరాచకంగా ఉందని మహిళా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్ల నుంచి రైతులపై పోలీసులు దమనకాండ సాగిస్తున్నారని, ఇక్కడ తమ ప్రైవేట్ స్థలంలో శాంతియుతంగా దీక్ష చేస్తుంటే ఖాళీ చేయాలని పోలీసులు చెప్పడం ఏంటని మహిళా రైతులు ప్రశ్నించారు.

# ఎమ్మెల్యే వర్సెస్ హెల్త్ డైరెక్టర్

**ఖమ్మం :**




తెలంగాణ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస్ మళ్లీ హాట్ కామెంట్స్ చేశారు. అయితే, ఈసారి చేసింది కాంట్రవర్సీ కామెంట్స్ కాదు, అంతకుమించి కాకరేపే పొలిటికల్ కామెంట్స్. అది కూడా అధికార పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేపై. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమాపై డైరెక్ట్ ఎటాక్ చేశారు శ్రీనివాస్. మీ సేవలు ఇక చాలు.. రిటైర్మెంట్ తీసుకోండి అంటూ ఘాటు కామెంట్స్ చేశారు. గడల శ్రీనివాస్, తెలంగాణ హెల్త్ డైరెక్టర్, అందరికీ అర్ధమయ్యేలా చెప్పాలంటే తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్యశాఖకు ఆయనే అధిపతి. కానీ, అతను చేసే పని కంటే.. ఆయన చేసే కాంట్రవర్సీ కామెంట్స్‌తో ఫుల్ ఫేమస్. ఒకటా రెండా అనేక వివాదాలతో టాక్ ఆఫ్‌ది స్టేట్‌గా మారాడు ఎన్నోసార్లు. క్షుద్రపూజలు చేసినా, దేవత అంటూ మహిళ కాళ్లు మొక్కినా, యేసుక్రీస్తు కృప వల్లే కరోనా కంట్రోల్ అయ్యిందన్నా, తాయిత్తు మహిమ వల్లే డాక్టర్ అయ్యాయని చెప్పినా, ఒక్కసారి కాదు వందసార్లు సీఎం కేసీఆర్ కాళ్లు మొక్కుతానని చెప్పినా, నక్సలైట్ అవుదామనుకున్నా అని అన్నా, వ్యాక్సిన్ వేసుకుంటేనే రేషన్ ఇస్తామని కండీషన్ పెట్టినా, కేసీఆర్ బర్త్‌డేకి మొక్కలు నాటాలని సర్క్యులర్ జారీ చేసినా, యాదగిరిగుట్ట లక్ష్మీనారాయణ వల్లే కరోనా అంతమైందని చెప్పినా, ఆయనకే చెల్లింది. ఇలా ఒక్కటేమిటి.. ఆయన నోటి నుంచి వచ్చిన కాంట్రవర్సీ కామెంట్స్ ఎన్నో ఎన్నెన్నో.. శ్రీనివాస్ వేసిన ఈ ఫీట్ల వెనుక అసలు కథ పొలిటికల్ అజెండా అనేది మొదట్నుంచి వినిపించిన మాట. ఆ ప్రచారాన్ని నిజం చేస్తూ ఓపెన్‌అప్ అయిపోయారు హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్. కాంట్రవర్సీ కామెంట్స్ వెనుక సీక్రెట్ ఏంటో రివీల్ చేసేశారు. కొత్తగూడెం నుంచి బరిలోకి దిగబోతున్నట్టు విస్పష్టంగా చెప్పేశారు. దాంతో, కొత్తగూడెం కేంద్రంగా సరికొత్త పొలిటికల్ ఫైట్‌కి తెరలేచింది. అక్కడ రాజకీయాలు ఎమ్మెల్యే వర్సెస్ హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్‌గా మారిపోయాయ్. భద్రాద్రి కొత్తగూడెంలో ఒకే రోజు ఆత్మీయ సమావేశాలు నిర్వహించిన వనమా అండ్ శ్రీనివాస్.. సండేనాడు పొలిటికల్ హీట్ పుట్టించారు. కొత్తగూడెం రావడమే కాదు, ఎమ్మెల్యే వనమా టార్గెట్‌గా డైరెక్ట్ ఎటాక్ చేశారు హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్. వనమా బెదిరిస్తే భయపడేవాళ్లెవరూ లేరంటూ ఘాటైన కామెంట్స్ చేశారు. వనమా ఆగడాలు ఇక సాగవు అంటూ ఏకంగా వార్నింగే ఇచ్చారు శ్రీనివాస్. కొత్తగూడెం నుంచి మళ్లీ తానే పోటీ చేయబోతున్నట్టు ప్రకటించుకున్నారు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు. వనమా కామెంట్స్‌కి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ దిమ్మదిరిగే కౌంటర్ ఇచ్చారు. ఎన్నిసార్లు అవకాశం ఇవ్వాలి మీకు, ప్రతీసారి మీరేనా?, కొత్త వాళ్లకు అవకాశం ఇవ్వరా అంటూ ఒక రేంజ్‌లో చెలరేగిపోయారు శ్రీనివాస్. హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ కాంట్రవర్సీ కామెంట్స్ వెనుక రీజనేంటో వ్యాఖ్యలతో తేలిపోయింది. ఎప్పట్నుంచో ప్రచారం జరుగుతున్నట్టుగా పొలిటికల్ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చేశారు శ్రీనివాస్. అది కూడా కొత్తగూడెం నుంచి బరిలోకి దిగబోతున్నట్టు విస్పష్టంగా చెప్పేశారు. దాంతో, కొత్తగూడెంలో వనమా వర్సెస్ శ్రీనివాస్‌గా మారింది రాజకీయం. మరి, ముందుముందు ఈ ఫైట్ ఎలా ఉండబోతోందో!

# రైతుల కంట కన్నీరు తెప్పిస్తున్న ఉల్లి

**మెదక్ :**

ఉల్లి ధర రైతుల కంట కన్నీరు పెట్టిస్తోంది. బహిరంగా మార్కెట్ లో రోజురోజుకూ ఉల్లి ధర పడిపోతుండడంతో రైతులు దిక్కుతోచని స్థితి కొట్టుమిట్టాడుతున్నారు. లాభాలు లేకున్నా ఫర్వాలేదు, కానీస పెట్టుబడులు వస్తే చాలు ఆనే ఆలోచనలో ఉల్లి రైతులు ఉన్నారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటాలు ఉల్లి ధర రూ.800 నుంచి రూ.900 వరకు మాత్రమే పలుకుతుండడంతో రైతులు కన్నీరు మున్నీరుమున్నీరవుతున్నారు. పంట సాగుకు ఒక ఎకరానికి సుమారుగా రూ.30 వేలు ఖర్చువుతోంది. కానీ, పంట చేతికి వచ్చేసరికి కనీసం కూలీల డబ్బులు కూడా రాకపోవడంతో అన్నదాతలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. సంగారెడ్డి జిల్లాలోని ఝరాసంగం, బర్దిపూర్, కృష్ణాపూర్, మాచునూర్, పొట్టి పల్లి, ఎల్గోయి, చిలేపల్లి, వనంపల్లి, తదితర గ్రామాలలో వేసిన పంట చేతికి రావడంతో కనీస ధర లేకపోవడంతో ఉల్లి పంటను తీయకుండానే పొలాల్లోనే రైతులు వదిలేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో కూలీలు సైతం ఉల్లిని నిరాకరిస్తున్నారు. డబ్బులే కావాలని అడుగుతున్నారని రైతులు వాపోతున్నారు. దీంతో దిక్కుతోచని స్థితిలో రైతన్న పరిస్థితి ఏర్పడింది. గతేడాది రూ.3 వేలకు పైగా ఉండడంతో ఈ ఏడాది కూడా అదే ధర వస్తుందని భావించి రైతులు జిల్లాలో పెద్దఎత్తున ఉల్లి సాగు చేశారు. ప్రస్తుతం పంట చేతికి రావడంతో మార్కెట్‌కు తీసుకొస్తే కిరాయిలు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. మార్కెట్ ను బట్టి క్వింటాకు రూ.800నుంచి రూ.1,000వరకు కొనుగోలు చేస్తూ.. వినియోగదారులకు కేజీ రూ.11 నుంచి రూ.15 వరకు విక్రయిస్తున్నారు. అష్టకష్టాలు పడి పండించిన పంటకు ఒక్కసారిగా గిట్టుబాటు ధర పడిపోవడంతో రైతులకు ఏమి చేయని దీనస్థితిలో ఉన్నారు రైతులు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని కుప్పానగర్ గ్రామానికి చెందిన ఓ యువ రైతు తన రెండు ఎకరాల పొలంలో ఉల్లి పంటను పండించారు. పెట్టుబడి కాదు కదా కేవలం ఆయనకు గత రాత్రి మార్కెట్ కు తరలిస్తే రూ.7,718 మాత్రమే వచ్చాయి. ఉల్లి రైతును ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు. కొందరు రైతులు ఏమో ఉల్లికి ధర లేకపోవడంతో కిరాయి ఇల్లు, తీసుకొని కిరాయి రూములు తీసుకొని ఉల్లిని నిల్వ చేస్తున్నారు. మరికొందరు రైతులు చేసేది ఏమీ లేక మార్కెట్ తరలిస్తున్నారు.

# కోవెలకుంట్లలో అభివృద్ధి పనులు ప్రారంభం

**బనగానపల్లె**

కోవెలకుంట్ల పట్టణంలో 4 కోట్ల 48 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులను బనగానపల్లె నియోజకవర్గం శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి ప్రారంభించారు. 1 కోటి 80 లక్షల రూపాయలతో కోవెలకుంట్ల పట్టణంలో ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని లక్ష్యంతో జలజీవన్ పథకం ద్వారా పట్టణ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నారు. 24 లక్షల రూపాయలతో గాంధీనగర్ లోనే అంతర్గత సిమెంట్ రోడ్లు, కాలువ నిర్మాణం జరగనుంది. 82 లక్షల రూపాయలతో కోయిలకుంట్ల పట్టణంలోని సర్కిల్ పోలీస్ స్టేషన్ నుంచి లాయర్ బాలకృష్ణ ఆర్చి వరకు సిమెంట్ రోడ్లు మరియు కాలువలు నిర్మాణం జరుపుతారు.

ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఆనాడు ప్రతిపక్ష నేతగా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకోవాలని లక్ష్యంతో 3648 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించి ప్రజల కష్టాలను తెలుసుకొని ఆనాడే నవరత్నాల పథకాలను ప్రకటించినటువంటి ప్రజానాయకుడు మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని చెప్పారు. 151 సీట్లతో అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికార పీఠం ఎక్కిన తర్వాత కరోనా మహమ్మారి రెండు సంవత్సరాల పాటు మన రాష్ట్ర ,దేశ,ప్రపంచ ఆర్థిక పరిస్థితులను చిన్నాభిన్నం చేసిన కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేయాలని లక్ష్యంతో ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవానికి అందించిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రికి దక్కుతుందని చెప్పారు. కేవలం ప్రజలకు సంక్షేమ పథకాలే కాకుండా అభివృద్ధిని కూడా సమన్వయంతో ముందుకు వెళుతూ అటు అభివృద్ధి ఇటు సంక్షేమ పథకాలతో ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు అని చెప్పారు. అయితే లోకేష్ యువ గళం పాదయాత్రలో మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ హాయంలోనే అభివృద్ధి చెందిందని వైయస్సార్ పార్టీ హయాంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఏం పీకుతున్నారని చెప్పడం జరిగిందని అయితే తాను ఈరోజు కోవెలకుంట్ల పట్టణంలోనే నాలుగు కోట్ల 48 లక్షల రూపాయలతో కేవలం అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని ఇదే మేము పీకుతున్న పని అని లోకేష్ కు హితవు పలికారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా ప్రభుత్వ మీద మరియు ప్రజాప్రతినిధుల మీద నిలదీసే హక్కు ఉంటుంది కానీ వ్యక్తిగత విమర్శలు చేసే హక్కు ఎవరికీ ఉండదని కేవలం మిడిమిడి జ్ఞానంతో అర్థం పడటం లేని మాటలు మాట్లాడిన లోకేష్ గుర్తించుకోవాలని చెప్పారు. లోకేష్ పాదయాత్రలో బనగానపల్లె నియోజక వర్గం లో ఏ చిన్న సంఘటన కూడా జరగలేదని ఎవరు పాదయాత్రలు నిర్వహించిన అడ్డుకునే హక్కు ఎవరికీ ఉండదని అలా అడ్డుకుంటే వారే అభాస పాలవుతారని గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్ర నిర్వహిస్తే మహిళ సదస్సుకు మహిళలు రాకుండా అడ్డుకున్న ఘన చరిత్ర మీ టిడిపి పార్టీకే చెల్లిందని, మీ పార్టీ నాయకుడు బీసీ జనార్దన్ రెడ్డికే దక్కిందని చెప్పారు. ప్రతిపక్షం ఎక్కడైనా గట్టిగా ఉండాలని అయితే అది కేవలం అభివృద్ధి ప్రజా సమస్యల మీద మాట్లాడాలని వ్యక్తిగతంగా మాట్లాడేవాడు ప్రతిపక్ష నాయకుడు కానే కాదని చెప్పారు. లోకేష్ పాదయాత్రలో మాట్లాడుతూ ధనగానపల్లె నియోజకవర్గం లో బీసీ జనార్దన్ రెడ్డి సింహం లాంటివాడని చెప్పడం జరిగిందని అయితే సింహాలు అడవుల్లో ,జూ పార్కుల్లో మాత్రమే ఉండాలని ప్రజా సంచారంలో ఉంటే సింహాన్ని తరిమి తరిమి కొడతారని చెప్పారు.

# సివిల్స్ లో అదిలాబాద్ విద్యార్థులు

**అదిలాబాద్ :**

అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం యూపీఎస్సీ నిర్వహించిన సివిల్స్-2022 తుది ఫలితాల్లో తెలుగు తేజాలు ఓ మెరుపు మెరిసారు. తెలుగు విద్యార్థులు ఎప్పటిలానే మంచి ర్యాంకులను సాధించారు. సివిల్స్‌లో ర్యాంక్ సాధించడం కోట్లాది మంది కల. అయితే వాటిని కొద్దిమంది మాత్రమే నెరవేర్చుకుంటారు. ఈ ఏడాది తెలుగు విద్యార్థులు కొంతమంది అభ్యర్థులు సివిల్స్‌లో జయకేతనం ఎగురవేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు మెరుగైన ర్యాంకులు సాధించారు. తెలంగాణ రాష్ట్రం నారాయణపేట జిల్లా ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు కుమార్తె నూకల. ఉమా హారతి జఖూఅ ఫలితాల్లో ఆల్ ఇండియా థర్డ్ ర్యాంక్ సాధించారు. అలాగే తిరుపతికి చెందిన పవన్ దత్తా 22వ ర్యాంకు.. వరంగల్ కు చెందిన విద్యార్థి అశ్రీత్ 40 ర్యాంకులతో మెరిశారు. మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించి.. ఎయా అవ్వాలన్న తన కల నెరవేర్చుకోబోతున్నారు. సివిల్‌కి ఎలా ప్రిపేర్ అయ్యారు.. తన సక్సెస్ సీక్రేట్ ఎంటో అశ్రిత్ వారికి తెలుస్తుంది. మరో వైపు చదువు ఒక్కటే తమ పరిస్థితులను మార్చగలదని నమ్మిన గ్రామీణ విద్యార్థులు.. సివిల్స్ ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించి ఎందరికో స్ఫూర్తినిస్తున్నారు. సివిల్స్ ఫలితాల్లో సత్త చాటిన మరో ఉమ్మడి ఆదిలాబాద్ బిడ్డ అజ్మీరా సాంకేత్ సివిల్స్‌లో 35వ ర్యాంకు దక్కించుకున్నాడు. ఇక కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండలం తుంగెడ గ్రామానికి చెందిన డోంగ్రే రావయ్య ఆల్ ఇండియాలో 410వ ర్యాంకును సాధించుకున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన రేవయ్య. ఇక తెలుగు రాష్ట్రాల నుంచి మరికొందరు విద్యార్థులు సివిల్స్‌లో దుమ్మురేపారు. తిరుపతికి చెందిన జీవీఎస్ పవన్ దత్తా 22 ర్యాంకు సాధించగా.. తెలుగు రాష్ట్రాలకు చెందిన శాఖమూరి శ్రీసాయి అశ్రిత్ 40, సాయి ప్రణవ్ 60, ఆవుల సాయికృష్ణ 94, హైదరాబాద్‌కు చెందిన నిధి పాయ్ 110, అనుగు శివమారుతీరెడ్డి 132, రాళ్లపల్లి వసంత్ కుమార్ 157, కమతం మహేశ్‌కుమార్ 200, రావుల జయసింహారెడ్డి 217, విశాఖకు చెందిన సాహిత్య 243, అంకుర్ కుమార్ 257, బొల్లం ఉమామహేశ్వర్‌రెడ్డి 270, చల్లా కల్యాణి 285, పాలువాయి విష్ణువర్ధన్‌రెడ్డి 292, గ్రంథె సాయికృష్ణ 293, వీరగంధం లక్ష్మి సుజిత 311, ఎన్.చేతనా రెడ్డి 346, శృతి యారగట్టి ఎస్ 362, సోనియా కటారియా 376, రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన ఇప్పలపల్లి సుష్మిత 384, రేవయ్య 410, సీహెచ్ శ్రావణ్‌కుమార్ రెడ్డి 426, బొల్లిపల్లి వినూత్న 462, రెడ్డి భార్గవ్ 772, నాగుల కృపాకర్ 866 ర్యాంకులతో మెరిసిపోయారు.

# ప్రేమ పేరుతో మోసం చేసిన ఎస్సై సస్పెండ్

**గుంటూరు, :**

ప్రేమ పేరుతో ఓ ఎస్సై యువతిని మోసం చేసిన ఘటన గుంటూరులో చోటు చేసుకుంది. మోసపోయిన యువతి ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసిన పోలీసులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. ఎస్సైపై కేసు నమోదు చేయడమే కాకుండా సస్పెండ్ చేశారు ఉన్నతాధికారులు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా రెంటచింతల మండలం తమ్మకోట గ్రామానికి చెందిన షకీనా బీఎస్సీ నర్సింగ్ చదివింది. గుంటూరు నగరానికి ఉద్యోగం కోసం వచ్చింది. నగరంలోని పట్టాభిపురంలోని ప్రైవేటు అసుపత్రిలో స్టాఫ్ నర్స్ గా ఉద్యోగం చేస్తోంది. నగరపాలెం పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా పని చేస్తున్న కుంచాల రవితేజకు షకీనాతో పరిచయం ఏర్పడింది. తాను నగరంపాలెం ఎస్సైగా పని చేస్తున్నానని ఆయన పరిచయం పెంచుకున్నాడు. ఆ తర్వాత ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. ఆ తర్వాత ఇద్దరు సినిమాలకు, పార్కులకు, షాపింగ్ మాళ్ల వెంబడి తిరిగారు. పెళ్లి చేసుకుంటానని కూడా నమ్మబలికాడు. నగరంపాలెంలో ఉన్న తన రూముకు షకీనాను తీసుకెళ్తూ ఉండేవాడు. ఆ క్రమంలో ఇద్దరు మరింత దగ్గరయ్యారని బాధితురాలు, పోలీసులు తెలిపారు. తీరా పెళ్ళి విషయానికి వచ్చేసరికి మొహం తిప్పేశాడని షకీనా పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను శారీరకంగా వాడుకొని పెళ్ళి చేసుకోమంటే బెదిరిస్తున్నాడంటూ పోలీసులకు చెప్పింది. పదే పదే పోలీసులకు చెప్పినా పట్టించుకోక పోవడంతో అతనిపై చర్యలు తీసుకోక పోవడంతో గుంటూరు ఎస్పీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత మహిళా సంఘాలతో వచ్చి యువతి షకీనా నగరంపాలెం పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగింది. దీంతో నగరపాలెం పోలీసులు బాధితురాలు షకీనా దగ్గర నుంచి ఫిర్యాదు తీసుకుని ఎస్సీ అట్రాసిటీ, రేప్, కేసు నమోదు చేశారు. అనంతరం ఎస్సైను సస్పెండ్ చేశారు. గతంలో షకీనాకు మరో వ్యక్తితో సంబంధం ఉందని పోలీసులు గుర్తించారు. ప్రసన్న కుమార్ రెడ్డి అనే వ్యక్తి తనను శారీరకంగా వాడుకొని మోసం చేశాడని పట్టాభిపురంలో షకీనా ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత ఆ యువకుడితో రాజీ చేసుకుంది. ప్రస్తుతం పోలీసులు ఎస్సై ను అరెస్టు చేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది.

# ధరణితో కొంప ముంచారు

**హైదరాబాద్ :**



తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవిని ఇస్తారని కొంతకాలంగా జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఎన్నికలు దగ్గరలో ఉన్నందున రాష్ట్ర నాయకత్వంలో ఎలాంటి మార్పులు ఉండబోవన్నారు. రాష్ట్ర అధ్యక్షుడి మార్పు ఉందంటూ జరుగుతున్న ప్రచారం అంతా ఉత్తదేన్నారు. తనను ఎలా ఉపయోగించుకోవాలో అన్నది బీజేపీ హైకమాండ్ ఇష్టమని ఆయన చెప్పుకొచ్చారు. హైదరాబాద్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసీఆర్ ప్రభుత్వంపై ఈటల రాజేంద్ర తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి రైతుల కొంపలు ముంచింది. ధరణి సమస్యల వల్ల రైతులు ఆగం అవుతున్నారు. ధరణిలో 18లక్షల మంది దరఖాస్తులు పెట్టుకున్నారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ పేదలకు సెంటు భూమి ఇవ్వాలేదు. రింగ్ రోడ్ చుట్టుపక్కల ఉన్న దళిత రైతుల 5800 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారు. ఎకరాకు 300 గజాలు ఇచ్చి పేదల భూములను లాక్కున్నారు. కోర్టులకు పోలేక రైతులు బ్రోకర్లకు భూములు అమ్ముకునే పరిస్థితులు తెలంగాణలో ఉన్నాయని ఈటల అన్నారు. ఎల్లమ్మ బండ భూములు, మియాపూర్ భూముల స్కాం ఎందుకు భయట పెడతలేదు కేసీఆర్ అంటూ ఈటల ప్రశ్నించారు. 111 జీవోలో ఉన్న భూములు ఆంధ్ర వ్యాపారులు కొల్లగొడుతున్నారని చెప్పారని.. కానీ.. ఇప్పుడు హైదరాబాద్ అభివృద్ధి మాటున రైతుల పొట్టగొడుతూ 111 జీవోను కేసీఆర్ రద్దు చేశాడరని మండిపడ్డారు. 1908 ? 1927 మధ్య కాలంలో రెండు జలాశయాలు నిర్మాణం జరిగింది. రెండు జలాశయాలతో సాగు, తాగు నీరు అందాయి. గొప్ప లక్ష్యంతో ఆనాడు నిజాం సర్కార్ జలాశయాలను నిర్మించింది. కేసీఆర్ మేధస్సుతో నిర్మించిన కాళేశ్వరం మోటర్లు మునిగి పోయే పరిస్థితి ఎందుకు వచ్చిందని ఈటల ప్రశ్నించారు. 111 జీవో రద్దుతో రియల్ ఎస్టేట్ మాఫియా పెరిగిపోయే ప్రమాదం ఉంది. 1.32 లక్షల ఎకరాల్లో 18వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయి. అభివృద్ధి చాటున పర్యావరణ విధ్వంసం చేస్తారా కేసీఆర్ అంటూ ఈటల ప్రశ్నించారు. మీ తీరుతో హైదరబాద్ కాంక్రీట్ జంగిల్ కాబోతోంది. వరదలు వస్తే పడవలేసుకుని తిరిగే పరిస్థితులు ఉన్నాయి. వెంటనే 111జీవో రద్దును విరమించుకోవాలి. వరదలకు అస్కారం లేకుండా జంట జలాశయాలకు విఘాతం కలగకుండా రైతులకు మేలు చేసే విధంగా పాలన ఉండాలని ఈటల కేసీఆర్ కు సూచించారు. తెలంగాణ సొమ్ముతో కేసీఆర్ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ సొమ్ముతోనే కేసీఆర్ మహారాష్ట్రలో రాజకీయాలు చేస్తున్నాడంటూ ఈటల ఆరోపించారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన సచివాలయంలో ప్రతినిధులకు స్థానం లేదు, మీడియాకు స్థానం లేదు. ఇది ప్రజాస్వామ్యమా లేక రాజరిక వ్యవస్థనా కేసీఆర్ అంటూ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్, విశాఖలో ఐటీ రైడ్స్

**హైదరాబాద్ :**

హైదరాబాద్‌కు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీలపై ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఏక కాలంలో 30 చోట్ల ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. హైదరాబాద్‌తోపాటు విశాఖలో కూడా సోదాలు జరుగుతున్నాయని సమాచారం. కోహినూర్ గ్రూప్‌తోపాటు మరో రియల్ ఎస్టేట్ కంపనీలో ఇన్‌కాం ట్యాక్స్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ రెండు ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీల్లో సోదాలు చేస్తుండటం కలకలం రేపుతోంది. హైదరాబాద్‌తో పాటు శివార్ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తున్న కోహినూర్ కంపెనీ. కోహినూర్ గ్రూప్ అఫ్ కంపెనీ ఎండీ మజీద్‌తోపాటు డైరెక్టర్లు ఇళ్ళలో ఐటీ సోదాలు జరుగుతున్నాయి. పలు ప్రభుత్వ భూముల్లో కోహినూర్ గ్రూపు వెంచర్లు వేసినట్టు సమాచారం. ఒక రాజకీయ నాయకుడికి కోహినూర్ గ్రూపునకు ఇది బినామీగా ఉన్నట్టు అధికారులు అనుమానిస్తున్నారు. ఆదాయ చెల్లింపుల విషయంలో అవకతవకలు పాల్పడ్డారని ఆరోపణలు వెల్లువెత్తడంతో ఐటీ సోదాలు జరుగుతున్నట్టు సమాచారం. ఈ కంపెనీకి చెందిన రియల్ ఎస్టేట్, ఫార్మా,ఫ్రాన్మా కంపెనీలపై దాడులు చేస్తున్నట్టు తెలుస్తోంది. విశాఖలో కూడా పలు ఫార్మా కంపెనీలు, వాటి డైరెక్టర్ల ఇళ్లలో సోదాలు ఐటీ రైడ్స్ నడుస్తున్నాయి. పదికిపైగా ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నారు. ఈ దాడుల్లో 10కిపైగా బృందాలు పాల్గొన్నట్టు సమాచారం.

# తిరుపతిలో ఆదిపురుష్ ఈవెంట్



శ్రీ రామ చంద్రునిగా పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన సినిమా 'ఆదిపురుష్'. సీతా దేవిగా కృతి సనన్ నటించారు. లక్ష్మణుడి పాత్రను సన్నీ సింగ్, హనుమంతుని పాత్రను దేవదత్తా నాగే పోషించారు. లంకేశుడి పాత్రలో సైఫ్ అలీ ఖాన్ నటించారు. జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా త్రీడీలో ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా. అంటే కంటే ముందు ప్రీ రిలీజ్ ఫంక్షన్ నిర్వహించనున్నారు. అదీ తెలుగు గడ్డపై! ఆధ్యాత్మిక క్షేత్రమైన, హిందువులు ఎంతో భక్తిశ్రద్దలతో కొలిచే ఏడు కొండల శ్రీవాసుడు కొలువన తిరుపతిలో 'ఆదిపురుష్' ప్రీ రిలీజ్ ఫంక్షన్ నిర్వహించనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన యువి క్రియేషన్స్ తెలియజేసింది. జూన్ 6వ తేదీ సాయంత్రం భారీ ఎత్తున భక్తులు, ప్రేక్షకులు, అభిమానుల సమక్షంలో వేడుకగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ కావడం వెనుక ముఖ్య భూమిక పోషించిన 'బాహుబలి' సినిమా ప్రీ రిలీజ్ వేడుక సైతం తిరుపతిలో జరిగింది. మరోసారి తిరుపతి గడ్డ మీద ప్రభాస్ సినిమా వేడుకకు ఏర్పాట్లు జరుగుతుండటంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

జూన్ 15న 'ఆదిపురుష్' ప్రీమియర్స్!

ప్రతి సినిమా ఇండియాలో కంటే అమెరికాలోనే ముందుగా విడుదల అవుతుంది. అక్కడ ప్రీమియర్ షోలు పడతాయి. ఇప్పుడీ 'ఆదిపురుష్' షోలు సైతం అమెరికాలో ముందుగా పడుతున్నాయి. జూన్ 15వ తేదీ ఉదయం 3.30 గంటల నుంచి షోస్ మొదలు అవుతాయి. ఆల్రెడీ బుకింగ్స్ కూడా స్టార్ట్ చేశారు. అమెరికాలో 'ఆదిపురుష్' టికెట్టును 20 డాలర్లుకు అమ్ముతున్నారు. ఇది 2డి షో టికెట్ రేటు. త్రీడీ షో అయితే టికెట్ రేటు 23 డాలర్లు మాత్రమే! రీజనబుల్ రేట్లకు టికెట్స్ అమ్ముతున్నారని చెప్పవచ్చు. 'ఆర్ఆర్ఆర్' టికెట్స్ 28 నుంచి 25 డాలర్లకు అమ్మారు. దాంతో పోలిస్తే ఈ రేటు రీజనబులే కదా!'ఆదిపురుష్' ట్రైలర్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ఇటీవల విడుదలైన 'జై శ్రీరామ్' పాట సైతం చార్ట్ బస్టర్ అయ్యింది. అయితే, అంతకు విడుదలైన టీజర్, ఇతర ప్రచార చిత్రాలకు ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో సినిమా అడ్వాన్స్ సేల్స్ ఎలా ఉంటాయోనని ట్రేడ్ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. టీ సిరీస్ అధినేత భూషణ్ కుమార్ అండ్ కృష్ణన్ కుమార్, దర్శకుడు ఓం రౌత్, ప్రసాద్ సుతార్, రాజేష్ నాయర్ రెట్రోఫిల్స్ సంస్థతో కలిసి ప్రభాస్ హోమ్ బ్యానర్లలో ఒకటైన యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ 'ఆదిపురుష్' చిత్రాన్ని నిర్మించారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో సినిమా విడుదల కానుంది. అజయ్ - అతుల్ సంగీత స్వరకల్పనలో వచ్చిన 'జై శ్రీరామ్' సాంగ్ అందరినీ ఆకట్టుకుంటోంది. మిగతా పాటల కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు.

# రానా & తేజ కాంబినేషన్ లో మరో భారీ చిత్రం



హీరో రానా & డైరెక్టర్ తేజ కాంబినేషన్ లో వచ్చిన నేనేరాజు నేనే మంత్రి సినిమా ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే. ఇప్పుడు మళ్లీ ఆ కాంబినేషన్ రిపీట్ కాబోతోంది. వీరి కలయికలో రాబోతున్న సినిమా త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.

నేనేరాజు నెనేమంత్రి సినిమాలో రానా చేసిన జోగేంద్ర పాత్రకు మరింత బలంగా ఈ సినిమాలో రానా క్యారెక్టరైజేషన్ ఉండబోతోంది. పవర్ ఫుల్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ సినిమాను తీర్చిదిద్దబోతున్నారు దర్శకుడు తేజ.

నందమూరి బాలకృష్ణ హీరోగా 'టాప్ హీరో', 'దేవుడు', ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో 'జంబలకిడి పంబ', రాజేంద్రప్రసాద్ హీరోగా 'ఇద్దరు పెళ్ళాల ముద్దుల పోలీస్' సినిమాలను నిర్మించిన గోపినాథ్ ఆచంట రానా & తేజ కాంబినేషన్ సినిమాను నిర్మించ బోతున్నారు. ఈ చిత్రంలో మలయాళం స్టార్ హీరో నటించబోతున్నారు. పూర్తి వివరాలు త్వరలో తెలియనున్నాయి.

# డైరెక్టర్ విరించి వర్మ నూతన చిత్రం షూటింగ్ ప్రారంభం !!!



ఉయ్యాల జంపాల, మజ్ను చిత్రాలతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న విరించి వర్మ నూతన నటీనటులతో ఒక సినిమాను ప్రారంభించారు. ముదుగంటి క్రియేషన్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరుగుతుంది.1980 లో జరిగే ఒక పిరియడిక్ కథగా రూపొందుతున్న ఈ సినిమా తెలంగాణా నేపథ్యంలో రియల్ ఇంసిడెన్స్ ను బేస్ చేసుకొని నడిచే కథగా ఈ చిత్రం ఉండబోతోంది. ప్రముఖ సినిమాటోగ్రఫర్ వి.ఎస్. జ్ఞానశేఖర్ ఈ సినిమాకు కెమెరామెన్ గా వర్క్ చేస్తున్నారు. అలాగే గోపిసుందర్ సంగీతం అందిస్తున్నారు. నాగేంద్ర కుమార్ ఈ సినిమాకు ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. డైరెక్టర్ విరించి వర్మ తన గత రెండు చిత్రాలతో లవ్ స్టోరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ సారి పవర్ ఫుల్ యాక్షన్ డ్రామా తో నూతన చిత్రాన్ని తీస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఆర్టిస్టుల వివరాలు అలాగే టైటిల్, ఫస్ట్ లుక్ త్వరలోనే మీడియాకు తెలియజేయ నున్నారు చిత్ర యూనిట్.

# 'ఉస్తాద్' మూవీ నుంచి 'రోజూ నడిచిన చోటే..' లిరికల్ సాంగ్ రిలీజ్



టాలెంటెడ్ యంగ్ హీరో శ్రీ సింహ కోడూరి కొత్త జానర్లలో సినిమాలు చేస్తూ తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. ఇక ఇప్పుడు మళ్లీ మరో కొత్త కథతో రెడీ అవుతున్నారు. ఆ చిత్రమే 'ఉస్తాద్'. శ్రీసింహా కోడూరి జతగా కావ్యా కళ్యాణ్ రామ్ హీరోయిన్‌గా నటిస్తోంది. వారాహి చలనచిత్రం, క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యార్స్‌పై ఫణిదీప్ దర్శకత్వంలో రజినీ కొర్రపాటి, రాకేష్ రెడ్డి గడ్డం, హిమాంక్ రెడ్డి దువ్వూరు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్, టీజర్‌లకు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ నేపథ్యంలో మేకర్స్ మంగళవారం లవ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ లిరికల్ సాంగ్‌కు ముందు హీరో శ్రీసింహా హీరోయిన్ కావ్యా కళ్యాణ్ రామ్‌తో జరిపే సంభాషణ ఎంతో చక్కగా ఉంది.

ఒకప్పుడు ఉత్తరాలను తీసుకెళ్లటానికి పావురాలను ఉపయోగించేవారంట. కానీ ఇలా బండ్లను కూడా ఉపయోగిస్తారని నాకు తెలియదు. అసలు ఎంతో గొప్పగా ఎక్స్‌ప్రెస్ చేశావంటూ హీరో హీరోయిన్ మధ్య సాగే సంభాషణ ఆకట్టుకుంటోంది. అక్కడి నుంచి 'రోజూ నడిచిన చోటే.. ' అంటూ వచ్చే సాంగ్ హీరో హీరోయిన్ల మధ్య ఉన్న ప్రేమను తెలియజేస్తుంది. అకీవా.బి సంగీతం అందిస్తోన్న ఈ చిత్రంలోని 'రోజూ నడిచిన చోటే..' సాంగ్‌ను అనంత శ్రీరామ్ పాడగా అనురాగ్ కులకర్ణి పాడారు.

ఈ సందర్భంగా నిర్మాతలు రజినీ కొర్రపాటి, రాకేష్ రెడ్డి గడ్డం, హిమాంక్ రెడ్డి దువ్వూరు మాట్లాడుతూ "ఉస్తాద్ టీజర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. డిఫరెంట్ సినిమాలను కోరుకునే ఆడియెన్స్‌కు తప్పకుండా ఉస్తాద్ సినిమా నచ్చుతుంది. శ్రీసింహ, కావ్యా కళ్యాణ రామ్ పెయిర్ ఆకట్టుకుంటోంది. త్వరలోనే ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రావటానికి సిద్ధం చేస్తున్నాం" అన్నారు.

నటీనటులు:శ్రీసింహ కోడూరి, కావ్యా కళ్యాణ్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, అనుహాసన్, రవీంద్ర విజయ్, వెంకటేష్ మహ, రవి శివ తేజ, సాయి కిరణ్ ఏడిద

# 'టైగర్ నాగేశ్వరరావు' ఫస్ట్ లుక్



ది కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2, ఇప్పుడు టైగర్ నాగేశ్వరరావు. పాన్ ఇండియా లెవల్ బ్లాక్ బస్టర్స్ అందించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, దక్షిణాది తో పాటు ఉత్తరాది ప్రేక్షకులకు సుపరిచితమైన మాస్ మహారాజా రవితేజ టైటిల్ రోల్ పోషిస్తున్న మరో పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'టైగర్ నాగేశ్వరరావు తో వస్తోంది. ఈ చిత్రానికి వంశీ దర్శకత్వం వహించారు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్‌పై అభిషేక్ అగర్వాల్ గ్రాండ్‌గా నిర్మించారు. ఈ చిత్రం ప్రమోషన్ లు వినూత్న పద్ధతిలో ప్రారంభమయ్యాయి. మేకర్స్ ఫియర్స్ �డ మెజెస్టిక్ ఫస్ట్-లుక్ పోస్టర్, ఆసక్తికరమైన కాన్సెప్ట్ వీడియోను విడుదల చేశారు. రాజమండ్రిలోని ఐకానిక్ హేవ్‌లాక్ బ్రిడ్జ (గోదావరి) వద్ద గ్రాండ్ గా ఫస్ట్-లుక్ లాంచ్ ఈవెంట్ జరిగింది. గ్రాండ్ ఫస్ట్ లుక్ లాంచ్ కోసం మేకర్స్ రైలును హైర్ చేసుకున్నారు.

ఫస్ట్ లుక్ పోస్టర్ లో రవితేజ ఫెరోషియస్ టైగర్ లా రగ్గడ్ గెటప్ లో కనిపించారు. ఇది కేవలం పోస్టర్ అయినప్పటికీ అతని కళ్ళలోకి చూడాలంటే భయంగా ఉంది. రవితేజ బార్స్ వెనుక ఇంటెన్స్ లుక్ లో కనిపిస్తున్నారు. టైగర్ నాగేశ్వరరావు ప్రపంచాన్ని పరిచయం చేసేలా కాన్సెప్ట్ పోస్టర్ ఉంది. ఇది ఐదు వేర్వేరు భాషల్లో ఐదుగురు సూపర్ స్టార్ ల వాయిస్ ఓవర్ లతో అద్భుతంగా ప్రజంట్ చేశారు. తెలుగు వెర్షన్‌కి వెంకటేష్ వాయిస్ ఓవర్ ఇవ్వగా, జాన్ అబ్రహం, శివ రాజ్‌కుమార్, కార్తీ, దుల్కర్ సల్మాన్ వరుసగా హిందీ, కన్నడ, తమిళం , మలయాళ భాషలలో టైగర్ నాగేశ్వరరావు ప్రపంచాన్ని పరిచయం చేశారు.

వీడియో ప్రారంభంలో చెప్పినట్లుగా, కథ నిజమైన రూమర్స్ నుండి ప్రేరణ పొందింది. "అది 70వ దశకం. బంగాళాఖాతం తీర ప్రాంతంలోని ఓ చిన్న గ్రామం. ప్రపంచాన్ని భయపెట్టే చీకటి కూడా అక్కడి జనాల్ని చూసి భయపడుతుంది. దడదడ మంటూ వెళ్ళే రైలు ఆ ప్రాంత పొలిమేర రాగానే గజగజ వణుకుతుంది. ఆ ఊరు మైలు రాయి కనపడితే జనం అడుగులు తడబడతాయి. దక్షిణ భారతదేశపు నేర రాజధాని. ది క్రైమ్ క్యాపిటల్ అఫ్ సౌత్ ఇండియా.. స్టువర్ట్ పురం. ఆ ప్రాంతానికి ఇంకో పేరు కూడా వుంది. టైగర్ జోన్... ది జోన్ అఫ్ టైగర్ నాగేశ్వరరావు.." అంటూ వాయిస్ ఓవర్ టైగర్ నాగేశ్వరరావు ప్రపంచాన్ని పరిచయం చేసింది.

"జింకల్ని వేటాడే పులుల్ని చూసుంటావ్. పులుల్ని వేటాడే పులిని ఎప్పుడైనా చూశావా ?" అని రవితేజ చెప్పిన డైలాగ్ ఆ పాత్ర స్వభావాన్ని వివరిస్తాయి. సూపర్‌స్టార్ల వాయిస్ ఓవర్‌లు ప్రజంటేషన్ ని మరింత ఆసక్తికరంగా మార్చాయి.

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950